సమావేశము - IV
వాల్యూము - I
నెం. 5

వెల : రూ. 14-00
16 మార్చి, 2016
బుధవారం,
(శక సం. 1937,
ఫాల్గుణం - 26)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 12 |
| 3. | జీరో అవర్ | ... | 12 |
| 4. | ప్రకటన : కొత్త తీర్మానాల స్వీకరణ గురించి | ... | 19 |
| 5. | 2016-17 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు)పై - సాధారణ చర్చ (మొదటి రోజు) | ... | 19 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము – ఐదవ రోజు)

## బుధవారం, మార్చి 16, 2016

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR. SPEAKER: Please resume your seats.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల

ప్రశ్న నెం .22(1424)

సర్వశ్రీ/శ్రీమతి కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్), అరికెపుడి గాంధీ (శేరిలింగంపల్లి), మాగంటి గోపీనాథ్ (జూబ్లీహిల్స్), జీవన్‌రెడ్డి తాటిపర్తి (జగిత్యాల), పద్మావతిరెడ్డి నల్లమడ (కోదాడ), డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి), అజయ్‌కుమార్ పువ్వాడ (ఖమ్మం), నల్లమోతు భాస్కర్‌రావు (మిర్యాలగుడ), అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పుర), మొహమ్మద్ మోజమ్ ఖాన్ (బహదూర్‌పుర), జాఫర్ హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్, అహ్మద్ పాషా ఖాద్రీ (చార్మినార్), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా (మలక్‌పేట్), కౌసర్ మొయినుద్దీన్ (కార్వాన్) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నిత్యావసర సరకుల ధరలు పెరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) ధరలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్): అ) అవునండీ

ఆ) పప్పుదినుసులు, వంటనూనెల వంటి కొన్ని నిత్యావసర సరకుల ధరలు పెరిగాయి.

నిత్యావసర సరకుల ధరలను తెలియజేసే నివేదిక సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ధర పర్యవేక్షక కమిటీ నియతికాలికంగా సమావేశమై, నిత్యావసర సరకుల ధరలను సమీక్షించి, ధరలను నియంత్రించడానికి తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తున్నది.

2015 ఆగస్టు నుండి 2015 అక్టోబరు వరకు, ఉల్లిపాయల ధరలు కిలో ఒక్కింటికి రూ. 60 వరకు పెరిగినప్పుడు, రాష్ట్రం లోపల, వెలుపల రెండింటిలో నుండి 54277 క్వింటాళ్లను మార్కెటింగ్ శాఖ కొనుగోలుచేసి, కిలో ఒక్కింటికి రూ. 20 చొప్పున వినియోగదారులకు ఉల్లిపాయలను సరఫరా చేయడమయింది. దీనివల్ల రూ. 14.56 కోట్ల సబ్సిడీని భరించడమయింది. 2015, సెప్టెంబరులో కందిపప్పు ధరలు పెరిగినప్పుడు, కిలో ఒక్కింటికి రూ. 135 చొప్పున రైతు బజార్లు, ప్రత్యేక కౌంటర్ల ద్వారా 1831 క్వింటాళ్ల విక్రయాన్ని నిర్వహించింది.

1955, నిత్యావసర సరకుల చట్టంలోని 6ఎ విభాగం క్రింద నిత్యావసర సరకుల నిల్వచేసిన స్టాక్‌లను కనుగొని, వాటిని జప్తుచేసి స్వాధీనం కోసం చర్యలు తీసుకోవడానికి మిల్లుల, వ్యాపారుల ఆవరణాల సమగ్ర తనిఖీని నిర్వహించడమవుతున్నది.

శాసనసభ ప్రశ్న నెం. 1424 (బి) ఖండం క్రింద నిత్యవసర సరకుల ధరల పట్టిక

(నూనెల కోసం యూనిట్ ధర: రూ./లీటరు; ఇతరత్రాలు: రూ./కిలో)

| వరుస సంఖ్య | సరకులు | 11/3/2016 నాటికి సగటు ధర రూ.పై | 11/3/2015 నాటికి సగటు ధర రూ.పై |
|---|---|---|---|
| 1 | సూపర్‌ఫైన్ బియ్యం (అత్యుత్తమ నాణ్యత) (0 శాతం విరిగిన బియ్యం) | 41.88 | 41.88 |
| 2. | సూపర్ ఫైన్ బియ్యం (సగటు నాణ్యత) (10 శాతం వరకు విరిగిన బియ్యం) | 37.31 | 35.58 |
| 3. | ఫైన్/సాధారణ బియ్యం | 23.67 | 24.50 |
| 4. | కందిపప్పు గ్రేడ్-I | 136.48 | 87.55 |
| 5. | కందిపప్పు గ్రేడ్-II | 121.33 | 79.05 |
| 6. | మినుములు | 15057 | 86.19 |
| 7. | పెసలు | 105.10 | 104.19 |
| 8. | శనగలు | 65.56 | 48.31 |
| 9. | చింతపండు (పిక్కలేని IIవ రకం) | 78.55 | 73.99 |
| 10. | మిరపకాయలు | 133.75 | 89.62 |
| 11. | ఉల్లిపాయలు-II | 11.09 | 18.77 |
| 12. | వేరుశనగ నూనె (ఎన్ఆర్) | 101.71 | 94.64 |
| 13. | ప్రొద్దుతిరుగుడు నూనె | 82.89 | 75.77 |
| 14. | పామోలిన్ ఆయిల్ | 58.13 | 59.80 |
| 15 | చక్కెర | 34.03 | 31.43 |
| | కూరగాయలు | | |
| 1. | బంగాళదుంపలు (బహిరంగ) | 20.50 | 23.16 |
| | రైతు బజార్లు | 16.92 | 19.28 |
| 2. | టమాటో (బహిరంగ) | 8.82 | 11.74 |
| | రైతు బజార్లు | 6.59 | 9.55 |
| 3. | వంకాయ (బహిరంగ) | 24.42 | 21.90 |
| | రైతు బజార్లు | 20.70 | 18.40 |
| 4. | బెండకాయ (బహిరంగ) | 33.18 | 35.10 |
| | రైతు బజార్లు | 29.15 | 30.90 |
| 5. | క్యాబేజి (బహిరంగ) | 20.16 | 21.60 |
| | రైతు బజార్లు | 16.92 | 18.00 |

మిస్టర్ స్పీకర్: కె.పి. వివేకానంద గారూ.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి (మైకు లేకుండా ): అధ్యక్షా, సంబంధిత ప్రశ్నను ఏ పార్టీ కోటాలో అడ్మిట్ చేశారు?

MR.SPEAKER: Every Member got their right. Please sit down. Yes, Vivekananda Garu.

శ్రీ కె.పి.వివేకానంద: అధ్యక్షా, ధరల నియంత్రణతోబాటు కల్తీపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. గడచిన దశాబ్దాలలో ప్రజాపంపిణీ వ్యవస్థ, దళారుల కబంధహస్తాలలో చిక్కుకుపోయింది. అయితే ఎక్కువమటుకు మనం దిగుమతులపైన ఆధారపడి ఉన్నందున కూరగాయలు, నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతోబాటు కల్తీ అయ్యే ప్రమాదం ఉన్నదని గమనించి ఈ ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చిన సంగతి కూడా ఈ సందర్భంగా మనవిచేసుకుంటూ పెద్దఎత్తున కూరగాయల సాగు కానివ్వండి, ఎసెన్షియల్ కమోడిటీస్ బియ్యం, పప్పులు మనం ప్రోత్సహిస్తే తప్పకుండా ఇవన్నీ నియంత్రించడానికి అవకాశముంటుంది. దీనితోబాటు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న వస్తువులు కూడా గతంలో నేరుగా జిల్లాలలోని చౌకదుకాణాలకు డైరెక్టుగా పంపించడం మూలంగా కొంతవరకు కంట్రోలింగ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఎక్కువ పట్టణాలున్నాయి, ఇంకా కూడా పెరుగుతున్నాయి కాబట్టి చౌకదుకాణాలను పెంచడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. కచ్చితంగా అది కూడా చేస్తే నేరుగా సబ్సిడీ కింద బియ్యం, పప్పులు, కిరోసిన్ పంపించడానికి మనకు ఆస్కారముంటుంది. ఈ దళారుల వ్యవస్థను కూకటివేళ్లతో తొలగించడానికి ఇప్పటికే 1600 క్వింటాళ్ల బియ్యం, 1000 క్వింటాళ్ల గోధుమలను సీజ్ చేయడం జరిగిందనే సమాచారం మనం చూస్తున్నాం. దళారీ వ్యవస్థను రూపుమాపగలిగితే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ప్రతి ఒక్కరికి బియ్యం, పప్పులు పంపిణీ చేయడానికి అవకాశముంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే దీంతోబాటుగా బోగస్ రేషన్‌కార్డులను ఏరివేయడంతోబాటు కిందిస్థాయిలో ఉన్న దళారులను గుర్తించి వారిపైన కేసులుపెట్టి క్రిమినల్స్‌ను ఏ రకంగా శిక్షిస్తారో అదే విధంగా దళారులను కూడా శిక్షించగలిగితే ప్రజలకు మేలు జరుగుతుంది. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా హార్టీకల్చర్ శాఖ ద్వారా కూరగాయలు తదితర నిత్యావసర సంబంధిత పంటలను వేసినట్లైతే దళారులను కచ్చితంగా నియంత్రించుకోగల్గుతాం. కాబట్టి కచ్చితంగా మంత్రిగారు ఆ దిశగా పయనించి దళారీ వ్యవస్థను నియంత్రించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు సంబంధించి పౌరసరఫరాల శాఖ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో పప్పుదినుసులు, వంటనూనెల వంటి కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని నిత్యావసర వస్తుల ధరలు తెలియజేసే పట్టికను సభాసమక్షంలో ఉంచడమయిందని ఒక స్టేట్‌మెంటునిచ్చారు. Prices of essential commodities under Clause (b)to the LAQ No.1424(S)సంబంధించి గౌరవ మంత్రిగారు సభకు సమర్పించిన నిత్యావసర వస్తువుల ధరల పట్టిక సత్యదూరంగా ఉన్నది. గత సంవత్సరం మార్చిలో ఉన్న రేట్లకు ఇప్పటికి పెద్ద తేడా లేదనే సమాచారాన్ని చెప్పడానికి మంత్రివర్యులు నిత్యావసర వస్తువుల

ధరలను తగ్గించి చూపించారని మా భావన. ఉదాహరణకు ఇప్పుడు మార్కెట్‌లో సూపర్‌ఫైన్ రైస్ కిలో రూ.41.88 పైసలు ఉన్నదని ప్రభుత్వం తెలియజేసింది. నేను ఈరోజు సభకు వచ్చేముందు మన సభలో పనిచేసే ఉద్యోగులతోసహా అందరినీ అడిగి తెలుసుకుంటే ఇర్వై అయిదు కిలోల సూపర్‌ఫైన్ రైస్ రూ.1150/- ఉన్నదని చెప్పారు అంటే దాదాపు కిలో సూపర్‌ఫైన్‌రైస్ రూ.46/- ఉన్నది. మంత్రిగారు కందిపప్పు ధర గ్రేడ్-I, గ్రేడ్-IIకు సంబంధించి మార్కెట్‌లో రూ.160/- ఉన్నదంటే కిలో చికెన్‌కంటే కూడా కందిపప్పు ధర ఎక్కువగా ఉన్నది. నూనెల ధరల గురించి సభకు సమర్పించిన పట్టికలో ధరల వివరాలు ఇవ్వలేదు. నూనెల ధరలకు సంబంధించి పామాయిల్ రూ.60/-, సన్‌ఫ్లవర్ నూనె రూ.90/-, పల్లీనూనె రూ.110/- ఉన్నది. అట్లాగే శనగపప్పు కిలో రూ.75/- ఉన్నది.

**10.10 ఉ.** ఈ విషయానికి సంబంధించి రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఉండటం వల్ల, గత రెండు సంవత్సరములుగా వ్యవసాయ దిగుబడులు తగ్గడం వల్ల రానున్న ఏప్రిల్ మరియు మే నెలల్లో ధరలు అధికంగా పెరిగే అవకాశం ఉంది. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పెద్దగా ధరల్లో తేడాలులేవని మంత్రి గారిచ్చిన సమాధానంపై కొంత అసంతృప్తి ఉన్నది. ఆ విధంగా ధరలు పెరగలేదని చెప్పడం ఎంతవరకు సమంజసం, సబబు? ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ధరల పర్యవేక్షణ కమిటి నియమిత కాలంగా సమావేశమై నిత్యావసర వస్తువుల ధరలను సమీక్షించి ధరల నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యలు సూచిస్తున్నట్లుగా మంత్రి గారు తెలియజేశారు. గత సంవత్సర కాలంలో ్ఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఎన్ని సార్లు సమీక్ష జరిగింది. ఆ విధంగా జరిగిన తరువాత ఏ రకమైన చర్యలను తీసుకన్నారనే విషయాలను తెలియజేయాలని మంత్రిగారికిని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

గత సంవత్సరంలో ఉల్లిగడ్డల ధరలు బహిరంగ మార్కెట్‌లో కేజీ రూ.60 ఉన్నప్పుడు ధరల నియంత్రణ కోసమై ప్రభుత్వం ఉల్లిగడ్డలను కేజీకి రూ.20 చొప్పున అమ్మేందుకు చర్యలు చేపట్టడం సంతోషకరం. మొన్న మార్చి 4వ తేదిన సివిల్ సప్లైస్ కార్పొరేషన్ 40 క్వింటాళ్ కన్నా ఎక్కువ ఉల్లిపాయలు ఉండటాన్ని తప్పు పడుతూ జి.ఓ.నెం.10ని విడుదల చేశారు. ఉల్లిగడ్డను పండించే రైతులు, మినిమమ్ వ్యాపారం చేసుకునే వ్యక్తుల వద్ద కనీసం 50–100 క్వింటాళ్లు కన్నా తక్కువ స్టాకు చేసుకున్నట్లైతే వారు వ్యాపారం చేసే పరిస్థితి లేదు. ఛేంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కూడా ఈ విషయంలో ఉల్లిపాయల ధరలు అధికంగా ఉన్నప్పుడు ఈ విధమైన నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని, మిగతా సమయంలో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను. అగ్రికల్చర్‌కు సంబంధించిన గోడౌన్‌ల సామర్థ్యాన్ని పెంచుతున్నందున ధరలు తక్కువగా ఉన్న సమయంలో నిత్యావసరాలను, పల్సెస్‌ను సేకరించి, మిగతా సమయంలో అక్రమంగా నిలువచేసే వారిపై నిర్బంధంగా చర్యలు తీసుకోవాలి. ఈ సంవత్సరం కూడా కరవు ప్రభావం ఉన్నందున ఈ నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా ఉండటానికి చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటి ద్వారా ఏ చర్యలను తీసుకోబోతున్నారని మంత్రిగారిని అడుగుతున్నాను. బియ్యం విషయంలో నేనడిగిన ప్రశ్నకు కూడా సమాధానం తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు నిత్యావసర వస్తువుల ధరలకు సంబంధించి సభలో ఒక ప్రకటనను చేయడం జరిగింది. ఇది వాస్తవానికి పూర్తిగా భిన్నంగా ఉన్నదని చెప్పక తప్పదు. గత 2015వ సంవత్సరంలో కందిపప్పు కిలో ధర రూ. 79–80 ఉండగా, ప్రస్తుతం రూ.121 గా ఉందన్నారు. కానీ, వాస్తవంగా బహిరంగ మార్కెట్‌లో రూ.200 గా ఉన్నది. మినముల ధర గత సంవత్సరంలో రూ.86 గా ఉండగా ప్రస్తుత ధర రూ.150గా పేర్కొన్నారు. కానీ, వాస్తవ ధర రూ.190కి పైగా ఉన్నది. పెసరపప్పు ధర గతంలో రూ.105 ఉండగా ప్రస్తుతం రూ.140–150గా ఉన్నది. కిలో ఎండు మిర్చి గతంలో రూ.130–140 ఉండగా ప్రస్తుతం రూ. 170పైగా ఉన్నది. నిత్యావసర వస్తువులను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ఫుడ్ సెక్యూరిటి కార్డులను జారీ చేయడం జరిగింది. నిత్యావసర వస్తువులను రాయితీతో నిరుపేద ప్రజలకు అందించాలనేదే ఈకార్డుల ముఖ్య ఉద్దేశం. గతంలో బియ్యంతోబాటుగా ఈ కందిపప్పుని కూడా అందించే వారు. ఈరోజు మార్కెట్‌లో ఈ పప్పుదినుసుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల నిరుపేద కుటుంబాలపై పడుతున్న భారాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. గతంలో ఉల్లిగడ్డల ధరలు పెరిగిన సందర్భంలో మార్కెటింగ్ శాఖ ద్వారా పట్టణ ప్రాంతాల్లో సబ్సిడీపై ఉల్లిగడ్డలను అందించే కౌంటర్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. పప్పుదినుసుల ధరలు పెరిగినందున ఫుడ్ సెక్యూరిటి కార్డు ద్వార ఈ నిత్యావసరాలన్నింటిని కూడా నెలవారిగా అందించగలిగినట్లైతేనే సామాన్య ప్రజలను ఆదుకున్న వాళ్లం అవుతాము. ఆవిధంగ తగు నిర్ణయం తీసుకొని నిరుపేద వర్గాలని ఆదుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(ఈ దశలో గౌరవసభ్యులు రేవంత్ రెడ్డి గారు తనకు మాట్లాడటానికి మైక్ ఇవ్వాలని కోరారు.)

جناب جعفر حسین (Janab Jaffar Hussain): Speaker Sir, thank you so much. آج کا essential commodities پر جو question ہے جس میں rates جو increase ہو رہے ہیں، حکومت نے اس کو accept کیا ہے یعنی Yes کہا ہے، تو اس کا مطلب یہ ہے کہ تمام لوگ جانتے ہیں کہ کس طریقہ سے rates بڑھ رہے ہیں اور غریب کس طریقہ سے پریشان ہو رہا ہے، یہ سب سے بڑا سوال ہوتا ہے۔ چونکہ آج کی تاریخ میں حکومت Food Security Cards کے ذریعہ ایک روپیہ فی کلو چاول دے رہی ہے، مگر جو راشن شاپ والا ہے وہ نہ تو غریب کو دال دیتا ہے، نہ شکر دیتا ہے، نہ proper kerosene oil دیتا ہے، نہ گیہوں دیتا ہے۔ آج کی تاریخ میں غریب بہت پریشان ہو رہا ہے، اس کی وجہ یہ ہے کہ ہم تو ہر چیز accept کر رہے ہیں، مگر ان کے اوپر دھیان نہیں دے رہے ہیں جس کی وجہ سے black marketing بہت زیادہ آگے بڑھتی جا رہی ہے، جیسا کہ آپ جانتے ہیں کہ تلنگانہ میں more than 3.5 crores population کو آپ accept کر رہے ہیں جس میں nearly one crore سفید راشن کارڈس یا Food Security Cards کے ذریعہ راشن دیا جا رہا ہے۔ تو میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ آپ ان کے لئے کون سا کارڈ دیں گے، اور آج جیسے غریب ہیں، ان کو تو راشن مل جاتا ہے BPL کے تحت، لیکن جو middle class family ہے، اس کو آپ کس کارڈ کے ذریعہ دیں گے۔ اگر rates ایسے ہی بڑھتے رہیں گے، تو حکومت کا کام ہے کہ middle class families کے لئے بھی کچھ نہ کچھ subsidy کر کے راشن دینا چاہئے، مگر آج آپ غریب کو دے رہے ہیں، مگر غریب کو بھی proper ration نہیں ملتا ہے۔ اس کے علاوہ میں آپ سے یہ پوچھنا چاہتا ہوں کہ ایسی تمام چیزوں کے اوپر جیسا کہ آپ جانتے ہیں کہ آج black marketing سب سے زیادہ آگے بڑھتی جا رہی ہے، تو ایسے راشن شاپس پر حکومت کتنے کیسس بک کی ہے، اس کو بھی highlight کرنا چاہئے اور اس کو بھی نظر میں لانا چاہئے۔ ایک طرف کسان تو خودکشی کر رہا ہے، بے شک چونکہ آج وہ غریب پریشان ہے۔ اس کے علاوہ آج خاص طور پر فروری کے مہینہ میں اگر آپ دھیان دیں گے کہ جو لوگ بازار جا کر راشن لاتے ہیں تو ان کو پتہ چلے گا کہ فروری کے ایک ہی مہینہ میں پورا 15-30% increase ہو چکا ہے۔ تو ایسی situation میں حکومت کو کنٹرول کرنا چاہئے اور حکومت کو اس بارے میں سوچنا چاہئے۔ اگر فرض کیجئے کہ آپ سب کے بارے میں سوچتے ہیں تو سب سے اہم چیز یہ ہے کہ اگر غریب کھانا کھا کر سکون سے سوئے گا تو اس کے لئے سب سے بہتر ہوگا۔ آج کی تاریخ میں دال کے ریٹ سو سے زیادہ بڑھ چکے ہیں، تیل کا ریٹ بھی بڑھ چکا ہے، سونا مسوری چاول چالیس روپے سے زیادہ ہو چکا ہے، تو میں آپ سے کہتا ہوں اور حکومت سے یہ خواہش کرتا ہوں کہ وہ اس کے اوپر کنٹرول کرے۔ رعیتو بازار کے اندر بھی کوئی چیز سستی نہیں مل رہی ہے، ترکاری بھی سستی نہیں مل رہی ہے تو مارکٹنگ منسٹر کو رعیتو بازار کو چیک کرنا چاہئے اور اس کے اوپر بھی کنٹرول کرنا چاہئے۔ مجھے جو موقع دیا گیا ہے، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ شکریہ۔

(ఈ దశలో గౌరవసభ్యులు రేవంత్ రెడ్డి గారు, సండ్ర వెంకట వీరయ్య గారు మాట్లాడటానికి మైక్ ఇవ్వాలని కోరారు. మైక్ ఇవ్వకపోవడం చాలా అన్యాయమని, మైక్ ఇవ్వాలని కోరసాగారు.)

10.20 ఉ. శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గత సంవత్సరం సన్నబియ్యం కిలో రూ.41.85 పైసలు ఉంటే ఈ సంవత్సరం కూడా రూ.41.85 పైసలు మాత్రమే ఉంది. బియ్యం ధరలో గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి మార్పు ఏమీ లేదు. రెండవది పేదలు తినే దొడ్డు బియ్యం గత సంవత్సరం రూ.24.50పైసలు ఉంటే ఈ సంవత్సరం రూ.23.67పైసలు మాత్రమే ఉంది. అంటే గత సంవత్సరం కంటే 83 పైసలు తగ్గింది. బియ్యం ధర మీద తెలంగాణాలో ఏ విధమైనటువంటి మార్పు లేదు. కేవలం పప్పు దినుసుల మీద కొంత వ్యత్యాసం ఉన్న మాట వాస్తవం. గత సంవత్సరం కందిపప్పు ధర రూ.87.55పైసలు ఉంటే ప్రస్తుత కంది పప్పు ధర రూ.136.48 రెండవ రకం కందిపప్పు రూ.79 ఉండేది. ప్రస్తుత ధర 121రూపాయలు ఉంది. అంటే పెరిగిన ధర రూ.40.28పైసలు. మినపప్పుకు సంబంధించి గత సంవత్సరం 86రూపాయలు ఉంటే ఈ సంవత్సరం 150రూపాయలకు పెరిగింది. పెసరపప్పు ధర గత సంవత్సరం కంటే కేవలం 91పైసలు మాత్రమే పెరిగింది. పెసరపప్పు పెద్ద మార్పు ఏమీ లేదు. శనగపప్పు ధర గత సంవత్సరం 48రూపాయలు ఉంటే ఈ సంవత్సరం రూ.65.50పైసలు. ఉల్లిపాయల ధర గత సంవత్సరం రూ.18.75పైసలు ఉంటే ఈ సంవత్సరం రూ.11.95పైసలు ఉంది. వేరుశనగ నూనె ధర గత సంవత్సరం రూ.94.64పైసలు ఉంటే ఈ సంవత్సరం రూ.101.71పైసలు ఉంది. నూనె ధర కేవలం రూ.7.7పైసలు మాత్రమే. సన్ ఫ్లవర్ నూనె ధర రూ.75.75పైసలు ఉంటే ఈ సంవత్సరం రూ.82.89పైసలకు పెరిగింది. అంటే కేవలం రూ.7.12పైసలు మాత్రమే పెరిగింది. పామోలివ్ ఆయిల్ మీద రూ.1.60పైసలు, చక్కెర ధర రూ.2.20పైసలు మాత్రమే పెరిగింది. ఈ విధంగా కొన్ని సరుకుల ధర పెరగడం కొన్ని సరుకుల ధర తగ్గడం అనే మాట వాస్తవం. టమాట వంటి కూరగాయలను కొనే నాథుడు లేకపోవడం ఈనాటి పరిస్థితి. ఏది ఏమైనప్పటికీ . . .

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (మైక్ లేకుండా): స్పీకర్ సర్ మీరు న్యాయం చేయండి సర్.

మిస్టర్ స్పీకర్ : అందరికీ అవకాశం ఇవ్వడం జరిగింది. మీరు సిగ్నేటరీ కాదు. ఇంకా సిగ్నేటరీలు ఉన్నారు. అందరికీ అవకాశం ఇవ్వలేము. మొదటి ప్రశ్నే 20–25 నిమిషాలు జరుగుతుంటే I don't allow anybody.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (మైక్ లేకుండా): స్పీకర్ సర్ మాకు అవకాశం ఇవ్వాల్సిందే. ఇది అన్యాయం సర్.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ ధరలను అదుపు చేసే విషయంలో ప్రభుత్వం తీసుకునే అనేక చర్యలతోబాటు ప్రొడక్షన్‌ను పెంచుకోవాలి. ప్రొడక్షన్ పెంచుకోడానికి రైతులకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలన్నది మొదటిది. ఉన్న సరుకును కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలించి ప్రజలను వేదిస్తున్న వారి మీద కేసులు పెట్టి, రెయిడ్‌లు చేసి, ఆ వస్తువులను సీజ్ చేసి కంట్రోల్ చేయడం అనేది రెండవ పద్ధతి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రంగంలో అనేక రకాల మార్పులు జరిగాయి. గత సంవత్సరం 12నెలల కాలంలో సి.ఎస్. గారి ఆధ్వర్యంలో ప్రతి నెల 12 మీటింగ్‌లు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో సమీక్షచేయడం జరిగింది. 2014-2016 అంటే ఇప్పటి వరకు అంటే 2014-2015 సంవత్సరంలో 5544 రెయిడ్స్ చేస్తే, ఈ సంవత్సరం 7218 రెయిడ్స్ చేయడం జరిగింది. 1636 కేసులు బుక్ చేస్తే, ఈ సంవత్సరం 2501 కేసుకు బుక్ చేసాము. ఫేర్ ప్రైస్ షాపుల మీద గతంలో 489 కేసుకు బుక్ చేస్తే, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 1250 కేసుకు బుక్ చేసాము. గతంలో 43 మందిని అరెస్ట్ చేస్తే, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 115 మందిని అరెస్ట్ చేసారు. గత సంవత్సరం 42మందికి ఎఫ్.ఐ.ఆర్ బుక్ చేస్తే, ఈ సంవత్సరం 244 మందికి ఎఫ్.ఐ.ఆర్ బుక్ చేసాము. అంతేకాకుండా గతంలో 4070 మెట్రిక్ టన్నుల వరిని సీజ్ చేస్తే, ఈ సంవత్సరం 12,961 మెట్రిక్ టన్నుల వరిని సీజ్ చేసాము.

గత సంవత్సరం PDS విషయంలో గతంలో 3452 మెట్రిక్ టన్నులు సీజ్ చేస్తే ఈ సంవత్సరం 77వేల 86 మెట్రిక్ టన్నులు సీజ్ చేసాము. షుగర్ విషయానికి వస్తే గతంలో 50 మెట్రిక్ టన్నులు అయితే ఈ సంవత్సరం 4590 మెట్రిక్ టన్నులు ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్ర చరిత్రలో ఇంత మొత్తంలో రెయిడ్స్ చేయడం గాని, ఎఫ్.ఐ.ఆర్‌లు బుక్ చేయడం గాని, అరెస్టులు చేయడం అనేవి ఎక్కడా జరగలేదు. మొదటి సారి ఈ సంవత్సరం ఇక్కడ జరుగుతోంది. పప్పుధాన్యాల విషయంలోనే కాకుండా నూనె విషయంలో కూడా 2,92,725 మెట్రిక్ టన్నుల సీజ్ చేసాము. కిరోసిన్ విషయంలో గతంలో 2,22,000 కిలో లీటర్లు అయితే 3,61,000 లీటర్లు. ఒక్క మాటలో చెప్పాలంటే పోయిన సంవత్సరం సీజ్ చేసిన సరుకు వాల్యు మొత్తం 22కోట్ల రూపాయలు అయితే 45కోట్ల 19 లక్షలు. అంటే డబుల్ కంటే ఎక్కువే సీజ్ చేసాము. మొట్టమొదటి సారి పి.డి. యాక్ట్ పెట్టి జైలుకు పంపించిన చరిత్ర కూడా ఇక్కడే ఉంది. మొదటి సారిగా పూరి ప్రవీణ్ కుమార్‌ని పిడి యాక్ట్ క్రింద అరెస్ట్ చేయడం జరిగింది. మొన్ననే ఆరుగురు మీద పిడి యాక్ట్ పెట్టి అరెస్ట్ చేశాము. అధ్యక్షా, జాఫర్ భాయ్ ..

[illegible] population 3.61 [illegible] crores out of which 2.81 [illegible]
[illegible] people 70-80 lakhs [illegible] eligibility [illegible]
[illegible]

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (మైక్‌లేకుండా): స్పీకర్ సర్ ఏదైనా పర్సనల్‌గా మాట్లాడడం లేదు. నేను ధనవంతుల గురించి మాట్లాడడంలేదు. పేద వారి గురించి మాట్లాడుతున్నాను. ఒక్క రూపాయికే కిలో బియ్యం . .

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, కిలో పప్పు 50రూపాయలకే తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ఈ రోజు కరువు వచ్చింది కాబట్టి, ఉప్పు, కిరోసిన్, కందిపప్పు ఇస్తూ, ప్రతి కార్డు మీద ప్రతి మనిషికి 5కిలోల గోదుమలు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కరువు వల్ల కేవలం 2రూపాయలకే కిలో గోదుమలు ఇవ్వాలని నిర్ణయించింది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలో మిడ్ డే మీల్ నడపాలని, అవసరమైతే హాస్టల్‌ను కూడా నడపాలని, కరువు సందర్భంగా అనేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

(జీవన్ రెడ్డి, సంపత్ కుమార్ గార్లు, మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని అడిగారు)

(శ్రీ ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడడానికి అవకాశం అడిగి నప్పటికీ మైక్ ఇవ్వకపోవడంతో సభ నుండి వాక్ అవుట్ చేశారు.)

## తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేక ఉన్నత న్యాయస్థానం

ప్రశ్న నెం : 23 (1586)

**10.30 ఉ.** శ్రీ/శ్రీమతి ఆశన్న జీవన్ రెడ్డి (ఆర్మూరు), సోమరపు సత్యనారాయణ (రామగుండం), అజ్మీరా రేఖ (ఖానాపూర్), గువ్వల బాలరాజు (అచ్చంపేట)- గృహ నిర్మాణ, న్యాయ మరియు దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయముల తెలిపెదరా:

అ) ఆంధ్రప్రదేశ్ పునర్ విభజన చట్టము, 2014లో హామి ఇచ్చినట్లుగా తెలంగాణకు విడిగా ఉన్నత న్యాయ స్థానమును ఏర్పాటు చేయడానికై హైదరాబాదులో ప్రస్తుతమున్న ఉన్నత స్థానమును విడదీయుటకై రాష్ట్ర ప్రభుత్వము భారత ప్రభుత్వముతో తీవ్రంగా సంప్రదిస్తున్న విషయం వాస్తవమేనా;న

ఆ) అయితే, సదరు ప్రతిపాదన యొక్క ప్రస్తుత స్థితి; మరియు

ఇ) సదరు ప్రతిపాదన కార్యరూపం దాల్చడానికి ఎంత సమయం పడుతుంది?

న్యాయశాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి) : అ) ఉన్నత న్యాయస్థానమును వేరు చేయడానికి రాష్ట్రప్రభుత్వము అన్ని చర్యలను తీసుకుంటోంది. హైదరాబాదులోనున్న ఉమ్మడి న్యాయస్థానమును వెంటనే విభజించాలని భారత ప్రభుత్వమును అభ్యర్థిస్తూ 18/03/2015వ తేదీనాడు గౌరవనీయ రాష్ట్రశాసన ఉభయ సభలు ఏకగ్రీవంగా అనువర్తింపజేసిన తీర్మానమును భారత ప్రభుత్వము యొక్క న్యాయ మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది.

హైదరాబాదులో వీలైనంత త్వరగా రెండు రాష్ట్రాలకు విడిగా రెండు ఉన్నత న్యాయ స్థానములు ఏర్పాటు చేసే విషయమును పరిశీలించాలని కోరుతూ భారత ప్రభుత్వ న్యాయ మరియు న్యాయపాలన గౌరవనీయ మంత్రి, హైదరాబాదులోని ఉన్నత న్యాయస్థాన వ్యవస్థ యొక్క గౌరవనీయ ముఖ్య న్యాయాధీశునికి లేఖను వ్రాయడం జరిగింది. ఈ విషయంలో పార్లమెంటు సభ్యుల మరియు రాష్ట్రము నుండి అడ్వకేట్ల జాయింట్ యాక్షన్ కమిటీ వారిచే కేంద్ర న్యాయశాఖ మంత్రి గారికి విజ్ఞాపనపత్రమును (మెమోరాండం) కూడా సమర్పించడమైనది. తదనంతరము శ్రీ టి.దాస్ గోపాల్‌రావు గారిచే వేయబడిన 1/05/2015 తేదీనాటి ప్రజాహితా వ్యాజ్యము నెం.50/2015లో హైదరాబాదులోని గౌరవనీయ ఉన్నత న్యాయస్థాన వ్యవస్థ యొక్క డివిజన్ బెంచ్ తన ఉత్తరువులో ఇతర విషయాలతోపాటుగా హైదరాబాదుతో సహా తెలంగాణ రాష్ట్రములోని ఏ ప్రాంతములోనైనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానమును ఏర్పాటు చేయుటకు శాసనపరముగా అనుమతించబడినట్టి చర్యగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కోసం ఉన్నత న్యాయస్థానమును ఏర్పాటు చేయుటలో తెలంగాణ రాష్ట్రము ఎలాంటి పాత్రను నిర్వహించవలసిన అవసరము లేదని భావించి, ఆంధ్రప్రదేశ్ భూభాగములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత ఉన్నత న్యాయస్థానమును ఏర్పాటు చేయుట కొరకై స్థలమును గుర్తించి నిర్మాణ ప్రాంతమును గుర్తించమని ఆదేశించింది మరియు శాశ్వత ఉన్నత న్యాయస్థాన ఏర్పాటుకైన ప్రాంత ఎంపిక గురించి గౌరవనీయులైన ముఖ్య మంత్రి గారితో సంప్రదించి నిర్ణయము తీసుకోవాలని గౌరవనీయ న్యాయాధీశునికి విన్నవించింది. ఇట్టి ఉత్తరువు తెలంగాణ ప్రభుత్వము దిగువ పిటీషన్‌ను వేయడం జరిగింది.

ఆ ) రాష్ట్ర ప్రభుత్వము ఈ విషయంలో భారత ప్రభుత్వంతో సంప్రదిస్తున్నది మరియు ఇటీవల ఫిబ్రవరి నెలలో కూడా గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు భారత ప్రభుత్వమునకు గుర్తుచేశారు.

ఇ) వీలైనంత త్వరగా.

శ్రీ ఎ. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించి, గల్లీ కోర్టు నుంచి ఢిల్లీ కోర్టు దాకా ఉద్యమం చేసిన వారు న్యాయవాదులు. రాష్ట్రంలో, దేశంలో ఎవరికైనా అన్యాయం జరిగితే వాళ్లు కోర్టుకు వెళ్తారు. అటువంటి న్యాయవాదులకే అన్యాయం జరిగితే వారు ఎక్కడికెళ్లాలి. తెలంగాణ రాష్ట్రం రాకముందు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులకు అన్యాయం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్య మంత్రి వర్యులు స్వయంగా అసెంబ్లీ సాక్షిగా అసెంబ్లీలో తీర్మానం పెట్టి, హైకోర్టు విభజన వెంటనే కావాలని కోరడం జరిగింది. గౌరవ ముఖ్య మంత్రి గారు దాదాపు 29 లేఖలు కూడా ప్రభుత్వానికి వ్రాశారు. వాటితోపాటు సుప్రీమ్‌కోర్టు జస్టిస్ గారిని కూడా కలవడం జరిగింది. వారితోపాటు దేశ ప్రధాని, కేంద్ర మంత్రి వర్యుల్ని కూడా కలిశారు. అయినప్పటికీ ఇంత జాప్యము, నిర్లక్ష్యం జరుగుతోంది. గత సంవత్సరం పార్లమెంటులో మన ఎమ్.పిలు హైకోర్టు విభజన వెంటనే జరగాలని, న్యాయవాదులకు మన అన్నదమ్ములకు చాలా అన్యాయం జరుగుతోందని చెప్పడం జరిగింది. పార్లమెంటులో గౌరవ సభ్యులు జితేందర్ రెడ్డిగారు స్పష్టంగా హైకోర్టు విభజన వెంటనే జరగాలనే అంశాన్ని లేవనెత్తారు. అటువంటి తరుణంలో కేంద్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష నాయకులు కానీ, వారితో పొత్తున్న టి.డి.పి నాయకులు, సరైన పాత్ర పోషించకపోవడం వల్లనే, దీనితోపాటు దీని వెనుక కుట్ర ఉండడం వల్లనే ఈ నిర్లక్ష్యం, జాప్యము జరుగుతోందని మేము భావిస్తున్నాము. కనుక ఈ నిర్లక్ష్యానికి, కుట్రకు కారకులెవరో తెలుపవలసిందిగా మేము మంత్రి వర్యులను ఈ సందర్భంగా సభాధ్యక్షుల తరుపున కోరుతున్నాను. రివ్యూ పిటీషన్ వేశామని మంత్రిగారు తెలిపారు. రివ్యూ పిటీషన్ ఏ విషయాలపై పేర్కొన్నారో తెలియచేయాలని, ఆ న్యాయవాదులకు న్యాయం జరగాలంటే, నిజంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన న్యాయవాదులు నష్టపోకుండా ఉండాలంటే, హైకోర్టు విభజన జరగడానికి ఎటువంటి ప్రయత్నాలు ఏ విధంగా జరుగుతున్నాయో, తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ : అధ్యక్షా, హైకోర్టు విభజన వ్యవస్థ చరిత్రలోకి వెళితే ఆంధ్రప్రదేశ్, మద్రాసు విడిపోయినప్పుడు వారికి హైకోర్టు లేదు. వారు ఆంధ్రప్రదేశ్ ఫార్మేషన్‌లో హైకోర్టులో చేరి అప్పటి నుంచి తెలంగాణ న్యాయవాదులను వివక్షగా చూస్తూ, తెలంగాణ న్యాయవాదులకు చాలా అన్యాయం చేస్తూ వచ్చారు. 29 మంది న్యాయవాదుల్లో కేవలం ఆరుగురు మాత్రమే తెలంగాణకు సంబంధించిన వారున్నారు. దీనిపై ఇప్పటి వరకు కూడా వివక్ష జరుగుతుందనే విషయాన్ని చాలా మంది న్యాయవాదులు చెబుతున్నారు. కేసుల మూవ్‌మెంట్‌లో కూడా బెంచ్‌కి ఆంధ్ర ప్రాంత కేసులు వస్తాయో, ఆ రకంగా తెలంగాణ కేసులు రావడం లేదని న్యాయవాదులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రీఆర్గనైజేషన్ 214 యాక్ట్‌లో చాలా క్లియర్‌గా విభజన గురించి తెలపడం జరిగింది. ఆ తర్వాత 31 సెక్షన్ ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్

యాక్ట్ ప్రకారం, హైకోర్టు విభజన చేయడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత. ఈ విషయంపై ముఖ్య మంత్రి గారు ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసి, రిజల్యూషన్‌ను శాసన సభలో, కౌన్సిల్‌లో కూడా పాస్ చేసి పంపడం జరిగింది. స్వయంగా ముఖ్య మంత్రి గారు దాదాపుగా గంట సమయం పాటు కళ్యాణ్‌జ్యోత్ సేన్ గుప్తా గారితో మాట్లాడారు. అయినప్పటికీ కూడా ఎటువంటి న్యాయం జరగలేదు. ఈ మధ్యనే ఛీఫ్ జస్టిస్ టి.ఎస్.ఠాకూర్ గారిని కూడా కలసి తెలంగాణ విభజన జరగాల్సిన అవసరం ఉందని తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన జరిగితే స్థలము, సౌకర్యాల గురించి చెప్పినప్పుడు మన ముఖ్య మంత్రి గారు అడుగు ముందుకేసి నిజాం కాలం నుంచి వస్తున్న హైకోర్టును అదే ప్రాంతంలో కంటిన్యూ చేయమని చెప్పడం జరిగి, అదే ప్రాంతంలో పని చేస్తున్న కోర్టు మరల అక్కడే కంటిన్యూ చేయాలని, తెలంగాణ హైకోర్టు విభజన చేసుకుని బయటకివెళ్తామని క్లియర్‌గా చెప్పినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రే స్థలం గురించి చెప్పాలని, జాప్యము చేయడమనేది సరైన పద్ధతి కాదు. న్యాయవాదులు దాదాపు 45 రోజులు వారి విధులను బహిష్కరణ చేసి తెలంగాణ పోరాటం చేశారు. ఆ విషయంలో కూడా ఎటువంటి బాధ్యత తీసుకోవడం లేదు. కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ గారిదే ఈ బాధ్యత. ఆంధ్రప్రదేశ్ పున: వ్యవస్థీకరణ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది కనుక ప్రయత్నం చేయాలని వారితో కూడా ఎమ్.పిలు అందరూ కలవడం జరిగింది. అదే విధంగా కేంద్ర న్యాయ శాఖా మంత్రి సదానంద గౌడ్‌ని కూడా పలుమార్లు కలసి ఒత్తిడి చేయడం జరుగుతోంది. పార్లమెంటును ఎన్నో సార్లు స్థభింపచేయడం జరిగింది. ముఖ్య కారణం, అందరూ అనుకుంటున్న విషయమేమంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రాజకీయ నాయకులు, పెద్దలు, న్యాయ వ్యవస్థలో ఉన్న సీనియర్స్ అందరికీ కూడా ఇక్కడ జరిగిన భూదందాలు కానీ, అన్యాయాలు కానీ, ఇక్కడ వారు చేసిన తప్పులు ప్రశ్నించే వీలుంది. కనుక వీటిని ప్రశ్నించకుండా ఉండాలంటే, జుడిషియరీ వాళ్ల చేతుల్లో ఉండాలి. కావున, విభజన జరగకుండా చూడాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి దానిపై నోరు విప్పడం లేదు. దీనిపై తప్పకుండా ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉన్నది. దీనిపై ఈ మధ్యనే ఛీఫ్ జస్టిస్ దిలీప్ బి బోస్లే, ఎస్.వి. బట్ గారు separation of high court మొదలైనదని, కింది లెవల్ ఆప్షన్స్‌ని ఇవ్వమని కోరడం జరిగింది. ఈ విషయం ఎంత వరకు వచ్చిందనే అంశాన్ని, ఆప్షన్స్ ఇస్తున్నారా, ఒకవేళ ఆప్షన్స్ ఇస్తే దీన్ని ఏ రకంగా విభజన చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీమతి అజ్మీరా రేఖః అధ్యక్షా, భారత రాజ్యాంగంలో 214 ఆర్టికల్ ప్రతి యొక్క రాష్ట్రంలో ఒక హైకోర్టు ఉండాలని తెలుపుతుంది. గతంలో ఎన్.డి.ఏ ప్రభుత్వంలో కూడా మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రతి యొక్క రాష్ట్రానికి ఒక హైకోర్టు ఇవ్వడం జరిగింది. 2014వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ చట్టం కూడా ఒక హైకోర్టు ఉండాలని తెలుపుతుంది. గౌరవ ముఖ్య మంత్రి గారు ప్రధానమంత్రి గారిని కలసిన తరువాత కూడా మనకింకా రిప్లై రాలేదు. దీనికి సంబంధించిన ప్రాసెస్ ఎక్కడ వరకు వచ్చిందనేది తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**10.40 ఉ.** శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎ.జీవన్ రెడ్డి గారు, సోమవరపు సత్యనారాయణ గారు, అజ్మీరా రేఖా నాయక్ గారు అడిగినటువంటి విషయం వాస్తవం. ఏపి రీఆర్గనైజేషన్ చట్టం, సెక్షన్30లో చాలా స్పష్టంగా విభజన అంశాన్ని పేర్కొనడం జరిగింది. దాదాపు రెండు సంవత్సరాల నుంచి కేంద్రంపై ఎన్ని సార్లు ఒత్తిడి తీసుకు వచ్చినా, కేంద్రం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ముఖ్యంగా రివ్యూ పిటీషన్ వేయడంతో, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తెలంగాణలో కూడా స్థాపించవచ్చని, హైదరాబాదు ఉమ్మడి రాజధాని కాబట్టి 10 సంవత్సరాలు ఏపి హైకోర్టు ఇక్కడనే ఉండడం వలన తెలంగాణకు ఎలాంటి అభ్యంతరం లేదని రివ్యూ పిటిషన్‌లో కోరడమైనది. ఏపి హైకోర్టు భవనంలో ఇతర సదుపాయాలు కూడా కల్పించడానికి మన ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారికి తెలియజేయడమైనది. నిన్న పార్లమెంట్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందినటువంటి గౌరవ పార్లమెంటు సభ్యులు ఎ. జితేంద్ర రెడ్డి గారు బి.వినోద్ గారు విభజన చట్టంలో ఉన్నటువంటి అంశాల అమలులో జాప్యంపై ప్రభుత్వానికి నిరసన తెలియజేయడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సబార్డినేట్ కోర్టులలో జడ్జీలను కూడా విభజన చేయాలని హైకోర్టు నిర్ణయించింది. జడ్జీలు ఆప్షన్లు ఇవ్వాలని కోరింది. ఈ ప్రక్రియ రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉన్నది.

The erstwhile State of Andhra Pradesh was reorganized into two independent states viz., State of Andhra Pradesh and State of Telangana w.e.f. 2nd June, 2014. The total strength of High Court Judges in the High Court of Judicature at Hyderabad for the States of Telangana and Andhra Pradesh is 49. The strength of Judges was further enhanced from 49 to 61 on 22-01-2016. At present, there are 25 High Court

Judges, leaving 24 vacancies. The strength of High Court Judges has to be divided in the ratio of 60:40 i.e., 30 for Andhra Pradesh and 19 for Telangana State. The total number of officers and staff working is 1630. Further, the pending cases in High Court as on 01-01-2016 is 2,70,272.

వీటన్నింటి గురించి ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఫిబ్రవరి 11 వ తేదిన ప్రధానమంత్రిని కలిసి ఒక నివేదికను ఇవ్వడం జరిగింది. గతంలో కేంద్రం రెండు రాష్ట్రాలకు సంబంధించినటువంటి న్యాయశాఖ మంత్రులకు హామీ ఇవ్వడం జరిగింది. అయినా దాన్ని ఇంత వరకు అమలు పరచలేదు. వీలైనంత త్వరలో ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొని వచ్చి ఈ విభజన చట్టాన్ని మనం, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వారికి కూడా సదుపాయలను ఇవ్వడానికి ఒప్పుకున్నాము కాబట్టి దాన్ని ఇప్పటికైనా విభజన చేసి సమస్యను పరిష్కరిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## పౌర సరఫరాల శాఖలో సంస్కరణలు

ప్రశ్న నెం.25 (1697)

సర్వశ్రీ, గువ్వల బాలరాజు (అచ్చంపేట) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌర సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పౌర సరఫరాల శాఖలో అవినీతిని, అవకతవకలను అరికట్టడానికి సంస్కరణలను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు సంస్కరణల వివరాలేమిటి?

ఆర్థిక, ప్రణాళిక, పౌర సరఫరా శాఖ మంత్రి (ఈటల రాజేందర్) : అ ) అవునండి.

ఆ ) శాఖలో అవినీతిని, అవకతవకలను అరికట్టడానికి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ యొక్క సంపూర్ణ కంప్యూటరీకరణను రాష్ట్రం అమలు చేస్తున్నది.

సంస్కరణలు క్రింది విధంగా ఉన్నాయిః

మొదటిది హైదరాబాదు నగరంలో ఉన్న అన్ని చౌకదుకాణాలలో కంప్యూటరీకరణను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. ఆ పనులు ఇప్పటికే మొదలయ్యాయి.

రెండవది ఇప్పటి వరకు ఇంకా డూప్లికేట్స్ కార్డులు కొన్ని చలామని అవుతున్నాయి కాబట్టి ఆధార్ లింక్ చేసి, డూప్లికేట్స్ కార్డులను తీసివేయడం జగుతుంది.

అదే విధంగా ఎప్పటికప్పుడు డైనమిక్ కీ రిజిస్టరును ఏర్పాటు చేశాము. గతంలో దాన్ని మూడు నెలలకు, ఆరు నెలలకు సర్వే చేసే వాళ్లము. ఇప్పటి నుంచి దీన్ని ప్రతి నెల అప్‌డేట్ చేయడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులో ఏ విధంగా కంప్యూటరీకరణ చేయాలను కుంటున్నామో, మొత్తం 17వేల పైచిలుకు ఉన్న అన్ని షాపులలో కూడా ఈ కంప్యూటరీకరణను ప్రారంభించి అవకతవకలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తుంది.

స్టేజ్ 1 కాంట్రాక్ట్, స్టేజ్ 2 కాంట్రాక్ట్ ఎక్కడైతే కొనసాగుతుందో స్టేజ్1 కాంట్రాక్టు విషయంలో జిపియస్‌ను అనుసంధానం చేయాలని నిర్ణయించడం జరిగింది. స్టేజ్2 కాంట్రాక్ట్‌లో కూడా అదే విధానాన్నే అవలంభిస్తూ కొంత వరకైనా అక్రమాలను అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానితోపాటుగా ఇంతకు ముందు సమాధానం చెప్పిన విధంగా చరిత్రలోనే మొదటి సారిగా గత సంవత్సరం కంటే ఈసంవత్సరం అక్రమాలకు పాల్పడుతున్న వారి మీద ఇప్పటికే కొన్ని వేల కేసులను, అనేక మంది మీద పి.డి. యాక్ట్ క్రింద పెట్టాము. దాని ఫలితంగా ఇప్పటికే 20 నుంచి 25శాతం వరకు అక్రమాలను అరికట్టడం జరిగింది. అదే విధంగా డిపార్టుమెంట్ మీద విజిలెన్స్ కమిటీని వేసే ప్రయత్నం చేస్తున్నాము. ఈ డిపార్ట్‌మెంట్‌లో అక్రమాలు జరుగుతున్నాయని నిత్యం పేపర్లల్లో వస్తున్నది. ఇవన్నీ ఒకేసారి అరికట్టగల సత్తా లేకపోయినప్పటికి గ్రాడ్యువల్‌గా అరికట్టాలనే సంకల్పంతో ఉన్నాము. తెలంగాణ ప్రభుత్వం పారదర్శకతకు, అక్రమాలను అరికట్టే విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదు. నా డిపార్టుమెంట్‌లో బ్రోకర్లు, పైరవీకారులు, అక్రమ దందా వాళ్లు ఇప్పటి వరకు ప్రభుత్వం దగ్గరికి రాకుండా చేశాము. 30 నుంచి 35 వరకు అక్రమాలను అరికట్టగలిగాము. కానీ, రెండు, మూడు సంవత్సరాలలో దీన్ని పూర్తి స్థాయిలో అరికట్టగల విశ్వాసం తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నది.

శ్రీ గువ్వల బాలరాజుః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు కేసులు నమోదు చేస్తున్నారని గత ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. పి.డి. యాక్ట్ క్రింద ఎన్ని కేసులు నమోదు అయ్యాయో పూర్తి వివరాలు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు వసతి గృహాలలో, పాఠశాలలో పెడుతున్నారు. ఈ పథకం వలన విద్యార్థులు సంతృప్తిగా భోజనం చేస్తున్నారని అనేక పత్రికలలో చూస్తున్నాము. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. ప్రభుత్వం మిగతా అన్ని గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్‌లో కూడా ఈ స్కీమ్‌ను అమలుపరుస్తామని చెప్పింది. ఎప్పటిలోగా ఈ స్కీమ్

మొదలవుతుందో వివరాలు చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు రైస్ మిల్లర్లపైన దాడులు జరుగుతున్నాయి. అనునిత్యం అక్రమాలకు ముక్కుతాడు అని చెప్పి పత్రికలలో చూస్తున్నాము. మిల్లర్లను కట్టడి చేసే విధంగా వారిపైన ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఈ రోజు విజిలెన్స్ దాడులతో నమోదైనటువంటి ప్రత్యేక కేసుల వివరాలు కూడా సభకు తెలియపరచాలని కోరుతున్నాను.

శ్రీ వై.అంజయ్య (షాద్‌నగర్): గౌరవ మంత్రి గారిని కోరేదేమనగా ఈ చౌకధరల దుకాణాలు ఒక్కో గ్రామానికి సుమారు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటున్నాయి. అక్కడ ఉన్నటువంటి వృద్ధులు అంత దూరం రాలేక చాలా మంది సరుకులు తీసుకొని వెళ్లడం లేదు. చౌకధరల దుకాణాల కార్డులు ఎక్కువగా ఉన్న చోట దుకాణాలు పెట్టే అవకాశం ఉంటుందా? మరొక అంశం ఏమిటంటే ఈ దుకాణాల దగ్గర ఏ సరుకులు ఎంత ధరలలో ఉన్నాయని వ్రాసి ఒక బోర్డును పెట్టి, సదరు సమాచారమంతా ప్రజలకు సర్పంచ్ ద్వారా అందించడం ద్వారా పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

**10.50 ఉ.** శ్రీ మల్లు బట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, ఈ పౌర సరఫరా శాఖలో జరుగుతున్నటువంటి అక్రమాల పైన ప్రతి నిత్యం పత్రికా కథనాలు చదువుతున్నాం. గౌరవ మంత్రి గారు సాధ్యమైనంత వరకు ప్రయ**తా**లు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ ఈ రాష్ట్రంలో పౌరసరఫాల ద్వారా జరిగే అన్ని సరుకుల పైన రకరకాలైనటువంటి అపోహలు వున్నాయి. ముఖ్యంగా గతంలో బియ్యంతోపాటు మిగతా సరుకులు కూడా ఇవ్వాలని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే అమ్మ హస్తం. 9 సరుకులతో కూడినటువంటి వాటిని పేద మధ్య తరగతి కుటుంబాలకు అందించాలనేటువంటి ఈ పథకం ఈ రోజు అందుబాటులోకి రావడం లేదు. అలాగే మార్కెట్ ఇంట్రవెన్షన్ ముఖ్యంగా మధ్యతరగతి, పేద కుటుంబాలు కొనడానికి మార్కెట్‌లో కొనడానికి భయపడుతున్నారు. పౌర సరఫరా శాఖ నుంచి అందుబాటులోకి రావడం లేదు, బయటకు వెళ్లి కొనుక్కుందామంటే ఒక మంత్రి గారు ఒక చిట్టా సభలో పెట్టినట్టు తెలిసింది. రేట్లు ఉదాహరణకు కందిపప్పు రూ. 190, పెసరపప్పు రూ. 150, మినపప్పు రూ. 170, శనగపప్పు రూ. 75, పల్లీనూనె రూ. 110, సన్‌ఫ్లవర్ నూనే రూ. 90, పామాయిల్ నూనె రూ. 60. బయట ఈ పరిస్థితి పెద్ద ఎత్తున వుంది. సామాన్య ప్రజానీకం బయట ఏమి కొనుక్కొని తినే పరిస్థితిలో లేరు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులతో అతలాకుతలం అవుతున్నారు. పంటలు పండడం లేదు, ఊళ్లలో ఏమి దొరకడం లేదు. పౌరసరఫరాల ద్వారా తీసుకుందామంటే అక్కడ ఏమీ దొరకడం లేదు. బయట కొనుక్కుందామంటే ఆకాశాన్నంటే ధరలు, వీటినన్నింటిని కూడా కంట్రోల్ చేసే పరిస్థితి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వంలో ఎక్కడా కనిపించడం లేదు అధ్యక్షా. అలాగే కూరగాయల రేట్లు కూడా ఆకాశాన్నంటుకున్నాయి. ఈ రోజు పేద వాళ్లు ఏమైనా కూరగాయలు కొనుక్కొని తినే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వంలో వుంది. అలాగే ఈ సివిల్ సప్లయస్ ద్వారా సరఫరా చేసేటువంటి గ్యాస్ కనెక్షన్స్ కూడా గతంలో సబ్సిడి ద్వారా యిచ్చే గ్యాస్ కనెక్షన్స్ ద్వారా 1,750 రూపాయలకే గ్యాస్ కనెక్షన్స్ యిచ్చాము. ఈ రోజు ఆ గ్యాస్ కనెక్షన్సే ఆయా నియోజక వర్గాల్లో ముఖ్యంగా నా నియోజక వర్గంలోనే చూశాను, గతంలో ఇచ్చినటువంటి రూ. 1,750 గ్యాస్ కనెక్షన్‌ను రూ.2,850 లాగా వసూలు చేస్తున్నారు. అంటే దాదాపు 3,000 రూపాయలు వసూలు చేసి ఈ సరఫరా ద్వారా అందించడం జరుగుతోంది. ఇది కూడా అక్రమమని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను అధ్యక్షా. ఇక సన్నబియ్యం విషయానికి వస్తే నిజంగా సన్న బియ్యం పెట్టాలని, పెట్టిచ్చినటువంటి ఆలోచనను అభినందిస్తూనే సన్న బియ్యం పేరు మీద ఈ పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేస్తున్నటువంటి రేషన్ బియ్యమే రీసైకిల్ అయి మిల్లుల్లో ఆ సరఫరాకు సంబంధించినటువంటి వారు కొని వాటిని రీసైకిల్ చేసి తిరిగి మార్కెట్లోకి తెచ్చి హాస్టల్స్‌లో సప్లయ్ చేసేటువంటి ఒక పెద్ద స్కాము ఈ రోజు రాష్ట్రంలో జరుగుతోంది. ఈ స్కామ్‌ను అరికట్టడం కోసం గౌరవ మంత్రి గారు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. అట్లాగే గ్యాస్ కనెక్షన్ లేదా పౌర సరఫరా శాఖ ద్వారా ఇచ్చేటువంటి వాటికి కూడా తప్పనిసరిగా రాష్ట్ర వ్యాప్తంగా గతంలో మేము 1,750 రూపాయలకు ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతోందని కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే మార్కెట్లో ఈ రోజు విపరీతంగా ఆకాశాన్నంటిన రేట్లను తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మీరు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు. అలాగే కూర వండుకొని అన్నం తినడానికి కూడా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ రోజు తెలంగాణ ప్రజానీకం అల్లాడిపోతోంది. దాన్ని మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారని మీ ద్వారా వారిని నేను అడుగుతూ సవివరంగా చర్యలు తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా మొదటి ప్రశ్నలోనే ఇప్పుడు లేవనెత్తినటువంటి వాటికి 90 శాతం సమాధానాలు చెప్పాము. మళ్లీ పదే పదే గౌరవ సభ్యులు అడుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నాకు తెలిసి నేను ఒక 50 సమావేశాలు ఏర్పాటు చేశాను.

అంటే ఈ 20 నెలల కాలంలోనే దాదాపు 50 సమావేశాలు ఏర్పాటు చేశాను. అంటే అర్థం ఏమిటంటే ఏదో ఒక మార్పు తీసుకురావాలి, ట్రాన్స్‌పరెన్సీని పెంచాలి, విశ్వాసాన్ని కలిగించాలి. ఈ డిపార్ట్‌మెంట్‌పైన వున్నటువంటి చెడ్డ భావం తొలగిపోవాలనేటువంటి సంకల్పం చేశాం. ఇవాళ 50 సార్లు ఆ రివ్యూలు జరిగియాంటే ఎన్నెన్ని రకాలుగా ఎన్నెన్ని కోణాల్లో చేశామనేదంతా చెప్పనవసరం లేదు అధ్యక్ష. ఫస్ట్ టైమ్ గౌరవ సభ్యులు భట్టి గారు చెప్పినట్టుగా, నాకు తెలిసి పేదలకు ఇచ్చే దీపం గ్యాస్ కనెక్షన్లు రెండు లక్షలో, మూడు లక్షలో ఎన్నికల ముందు సాంక్షన్ చేయడం చూసినం. కానీ పేదవారందరికీ కూడా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని బడ్జెట్‌లో డబ్బులు కేటాయించి ఇవాళ 10 లక్షలు గ్యాస్ కనెక్షన్‌లు సాంక్షన్ చేసుకొన్నటువంటి మొట్టమొదటి రాష్ట్రం. ఈ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అని చెప్పి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను స్వయంగా అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని లాంఛ్ చేసి ఇలా చెప్పాను. "అయ్యా మేము 1,600 రూపాయల సబ్సిడితో మీకు ఇస్తున్నాము, మీకు ఇష్టమైన చోట స్టౌవ్ కొనుక్కోండి, ఇష్టమున్న చోట గ్యాస్ ఫిల్లింగ్ చేసుకోండి, గ్యాస్ కంపెనీల దగ్గరనే లేదా గ్యాస్ డీలర్ల దగ్గరనే కొనాలనేటువంటి సంప్రదాయం ఏమి లేదు." ఇంకా అక్కడక్కడ మా MLA లు, మా మంత్రులు వున్న దగ్గర మీరే స్వయంగా ఆ స్టౌవ్ గ్యాస్ ఉత్పత్తి చేసేటువంటి కంపెనీలతో మాట్లాడుకొని కొంత తక్కువ ధరకు ఇచ్చేలా ప్రయత్నించమని కూడా చెప్పాను అధ్యక్షా. అంటే ప్రభుత్వం యొక్క ఇంటెన్షన్ ఏదైతే వుందో సంకల్పానికి కొంత తోడు కమ్మని మేము చెప్పాము. ఎక్కడా కూడా మా పరంగా, గవర్నమెంటు పరంగా రూ. 3,000కో రూ. 2,800లకో కొనుక్కునే పద్ధతి లేదు. వాళ్లు ఎక్కడైనా గ్యాస్ స్టౌవ్ కొనుక్కోవచ్చు ఎక్కడైనా గ్యాస్ ఫిల్ చేసుకోవచ్చే తప్ప ఎక్కడ కూడా ఇక్కడే కొనాలనే నిబంధన లేదు. ప్రభుత్వ పరంగా మాత్రం రూ.1,600 సబ్సిడీ ఇస్తున్నాం అధ్యక్ష. రెండవది ధర్మేంద్ర ప్రధాన్ గారిని మేము స్వయంగా కలిసాము, ఒకసారి కాదు నేను మా మిత్ర బృందం రెండు మూడు సార్లు కలిస్తే, సి.ఎస్.ఆర్. క్రింద ఈ రాష్ట్రానికి ఒక ఇరవై లక్షల గ్యాస్ కనెక్షన్లను కోరితే వారు పది లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. తరువాత ఇరవై లక్షలు ఈ రాష్ట్రంలో ఎవరూ కూడా గ్యాస్ కనెక్షన్లు లేకుండా ఉండరాదనే సంకల్పంతో ఇరవై లక్షల గ్యాస్ కనెక్షన్లు తేవడం జరిగింది. దాంట్లో ఇప్పటిదాకా 6 నుంచి 7 లక్షల గ్యాస్ కనెక్షన్లు గ్రౌండ్ అయ్యాయి. ఇంగా 13 లక్షల గ్యాస్ కనెక్షన్లు మా చేతిలో వున్నాయి. ఎవరు అడిగినా కూడా లేదనకుండా ఈ రోజు సాంక్షన్ చేస్తున్నాం అధ్యక్ష. అందులో కరీంనగర్ జిల్లాకి 95 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. అలాగే ఖమ్మం జిల్లాకి, ఏ జిల్లాలో ఎంతమంది అడిగినా ఏ MLAలు ఎంతమంది అడిగినా కూడా పూర్తి స్థాయిలో శాంక్షన్ మోడ్‌లో అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే పూచీ మాదని సభ ద్వారా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి దానికి విమర్శించడం కాకుండా అప్పుడప్పుడు చేసే మంచి పనులకు అభినందిస్తే మాకు కూడా సపోర్ట్ ఇచ్చినవారవుతారు. చాలెంజ్ చేయగలుగుతాం ఇవాళ 20 నెలల కాలంలో కేసు పెట్టడం ఏదైతే వుందో మా దగ్గరకు వచ్చి మాకు చెయ్యమని అడిగే దమ్ము మాత్రం మా దగ్గర లేదు అది ఈ రోజు మా డిపార్ట్‌మెంట్‌కు వున్నటువంటి గొప్పతనం అని చెబుతున్నా అధ్యక్ష. కానీ ఇవన్నీ గత 20,30 సంవత్సరాలుగా దుర్మార్గాలు అన్యాయాల పరంపర కొనసాగుతున్నటువంటి ఈ రాష్ట్రంలో ఒకే సంవత్సరంలో ఇవన్నీ ఆపగలనని నేనేమి చెప్పలేను, ఎందుకంటే నేనేమి బ్రహ్మదేవుణ్ణి కాదు. కాని సంకల్పం మాత్రం వుందని మనవి చేస్తున్నాను. ఫెయిర్ ప్రైస్ షాపులు 17,150 ఏవైతే వున్నాయో దాన్ని మొత్తం రేషనలైజ్ చేయాలని కూడా మేము నిర్ణయించడం జరిగింది. కొంతమందికి 400 కార్డులు కొంతమందికి 4000 కార్డులు వుండడం వల్ల ఇబ్బంది అవుతోంది కాబట్టి తప్పకుండా ఈ డీలర్‌షిప్‌లు ఏవైతే వున్నాయో వాటన్నింటిని కూడా రేషనలైజ్ చేయాలనే సంకల్పం వుంది. ఇవాళ గ్యాస్ కనెక్షన్ల విషయంలో కూడా 4,000 గ్యాస్ కనెక్షన్లు వున్నవారు వున్నారు, 20,000, 30,000 గ్యాస్ కనెక్షన్లు వున్న వారు కూడా వున్నారు. ఒకరికి రూ.5,00,000 ఆదాయం వస్తుంది, ఒకరికి ఆదాయం రూ. 50,000 కూడా లేనటువంటి పరిస్థితి వుంది. గతంలో వున్న ఈ వ్యత్యాసాన్ని తొలగించి గతంలో వున్న గ్యాస్ బండల విషయంలో కూడా రేషనలైజ్ చేసి, గతంలో వున్న ఈ వ్యత్యాసాన్ని కూడా తొలగించి రెండు వందలా, మూడు వందలా కొత్త డీలర్లు, బియ్యం డీలర్లు కావచ్చు గ్యాస్ డీలర్లు కావచ్చు ఇవ్వాలనే సంకల్పం వుంది అధ్యక్ష. ఇంతకుముందు భట్టి గారు అన్నటువంటి ఫస్ట్ టైమ్ ఫస్ట్ టైమ్ ఇన్ ద స్టేట్ పెట్టబడ్డ కేసులు మీరు కంపేర్ చేస్తే 45 కోట్ల 19 లక్షల సరుకును మేము సీజ్ చేయడమైంది. అదనంగా ఇక్కడ ఈ రాష్ట్రంలో ప్రవీణ్ కుమార్ నుంచి మొదలు పెడితే మేము రంగారెడ్డి జిల్లాలో 6 మందిని పి.డి. ఆక్ట్ కింద అరెస్టు చేశారు. శిక్ష వేసినట్లయితే కోర్టుకు పోతున్నారు మళ్లీ బయట పడుతున్నారు అన్న ఉద్దేశ్యంతో ఉక్కు పాదం పెట్టకపోతే ఇలాంటివన్ని అరికట్టకపోతే కష్టం అవుతుందని ఇవాళ ఇక్కడ మహమ్మద్ జమీల్, అదేవిధంగా గుస్సా శ్రీనివాస్, మురాద్, మహమ్మద్ నయిమ్, మహమ్మద్ అదీబ్ అదేవిధంగా పాల్వాయి కరుణాకర్ ఈ ఏడు మంది మీద పి.డి. యాక్ట్ పెట్టి జైలుకు పంపడం జరిగింది అధ్యక్ష. ఇవాళ దాంతోపాటుగా నేను ఇంతకుముందు చెప్పినట్టుగా జి.పి.యస్. సిస్టమ్ స్టేజ్ 1

కాంటాక్ట్‌గానీ జి.పి.యస్ సిస్టమ్ స్టేజ్ 2 కాంటాక్ట్‌గాని అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నాం. అదేవిధంగా ఈ–పాజ్ మిషన్‌లు ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కందుకూరులో 18 ఫెయిర్ ప్రైస్ షాప్‌లలో పెట్టడం వల్ల 20 నుంచి 25 శాతం మాకు సేవింగ్స్ వస్తున్నాయి కాబట్టి దీనిని హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా ఆ 1525 షాపులు ఏవైతే ఉన్నాయో మొట్టమొదటి ఫేజ్ క్రింద ఆల్‌రెడి ఆర్డర్ ఇచ్చాము. దాన్ని యావత్ తెలంగాణకు కూడా విస్తరించే ప్రయత్నం చేస్తున్నాం.

11.00 ఉ. మేము ఇంటర్నల్‌గా విజిలెన్సు కమిటీలు వేసుకుంటున్నాము. అదే విధంగా మా డిపార్ట్‌మెంట్ పరంగా కొన్ని చర్యలు తీసుకోవడం ద్వారా తప్పకుండా ఈ సమస్యను అధిగమిస్తామనే అభిప్రాయం మాకుంది. దయచేసి మీ సలహాలు, సూచనలు మాకు చెప్పే ప్రయత్నం చేయండి. మీ ప్రాంతాలలో సమస్యలుంటే మాకు చెబితే మేము వెంటనే చర్యలు తీసుకుంటాము. మాకు ధర్మం చుట్టం అవుతుంది. పేదలు చుట్టాలు అవుతారు. ఈ వ్యవస్థ పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించే ప్రయత్నం తప్ప గతంలో ఉన్న దుర్మార్గాలు ఇంకా కొనసాగించే భావన మాకు లేదు. మీరు ఏమి చర్యలు తీసుకున్నారని అడిగారు. రూ.60లు కిలో ఉల్లిగడ్డలుంటే హరీష్‌రావుగారు తక్షణం స్పందించి రూ.15 కోట్లు ఖర్చు పెట్టి రూ.20లకే కిలో ఉల్లిగడ్డలు అందించిన విషయం మరువవద్దు. కందిపప్పు విషయంలో కూడా కిలో రూ.200లు బహిరంగమార్కెట్‌లో ఉంటే రూ.135లకే అందించిన విషయం మరువకూడదు. ఇంపోర్ట్ చేసుకునే వారికి స్టాక్ పెట్టుకునే వెసులుబాటు కల్పిస్తాము. ఊరికే బట్ట కాల్చి మీదవేసే ప్రయత్నం చేయకండి. మీ దగ్గర అన్యాయం జరిగితే మా దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తే తప్పకుండా సరిచేసే ప్రయత్నం చేస్తాము. పౌరసరఫరాల శాఖకు గతంలో ఉన్న మచ్చను తొలగించి గొప్పగా తయారు చేయాలనే సంకల్పంతో ఉన్నాము. మీ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖామాత్యులను అభినందిస్తున్నాను. నిజంగా అడిగినన్ని గ్యాస్ కనెక్షన్లు దీపం పథకం క్రింద ఇస్తామన్నారు. అన్ని శాసనసభ నియోజక వర్గాలలో ఎన్ని అడిగినా అర్హత ఉన్నవారికి ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. చాలా సంతోషం . మరియు రూ.1650లతో సబ్సిడీతోపాటు కనెక్షన్లు ఇస్తున్నామని అన్నారు.

శ్రీ ఇ. రాజేందర్: రూ.1600లు ప్రభుత్వ పరమైన సబ్సిడీ, సిలెండర్ ఇస్తారు, స్టవ్ మనం కొనుక్కోవాలి, గ్యాస్ ఫిల్లింగ్ మనం చేసుకోవాలి. గతంలో రూ.1600 ఉంది. ఇప్పుడు కూడా అదే ఉంది. మార్పు లేదు. ఆ విధంగానే కొనసాగుతుంది. ఇక్కడ కూడా రూ.1600 సబ్సిడీ కొనసాగుతుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: గతంలో అదే సబ్సిడీతో రూ.1750లకే గ్యాస్ కనెక్షన్ విత్ స్టవ్ ఇచ్చాము. కావాలంటే వెరిఫై చేసుకోండి.

(అంతరాయం)

స్పీకర్‌గారు నేను వారి మీద అభియోగం చేయడం లేదు. చెప్పేది వినమనండి. . మీద్వారా అప్పీల్ చేస్తున్నాను. కావాలంటే నా నియోజక వర్గానికి రండి. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఐదు మండలాలలో సేమ్ సబ్సిడీతో రూ.1750లకు దీపం గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాము. It is on record. అది సాధ్యమైనప్పుడు మీరు తగ్గించకున్నా, అదే రేటుతో ఇవ్వడానికి మీకు ఇబ్బంది ఏముంది? ఒక కనెక్షన్‌కు రూ.2850 నుండి రూ. 4000ల వరకు నా నియోజక వర్గంలో వసూలు చేస్తున్నారు. రికార్డెడ్‌గా చెబుతున్నాను. అధికారికంగా ఇచ్చిన లెక్క ప్రకారం చెబుతున్నాను. ఏ అధికారులైనా మీ ద్వారా నా నియోజకవర్గానికి పంపించండి ప్రూవ్ చేస్తాను, ప్రూవ్ చేయకపోతే వారు చెప్పింది నేను చేస్తాను.

శ్రీ ఇ. రాజేందర్ వారు కరక్టే చెప్పారు. ప్రభుత్వ పరమైన సబ్సిడీ రూ.1600, రూ.1750లకు గ్యాస్ స్టవ్‌తో సహా ఇచ్చామంటున్నారు. ఇప్పుడు గ్యాస్ స్టవ్ రేటు రూ.800 నుండి రూ.1000ల వరకు కంపెనీని బట్టి ఉంటుంది. గవర్నమెంట్ పరంగా కనెక్షన్ మరియు ఖాళీ సిలిండర్ రూ.1650లకు ఇస్తున్నామనేది మీరు అంగీకరించారు. సభలోని సభ్యులందరూ మీ మీ నియోజక వర్గాలలో శ్యాచురేషన్ మోడ్‌లో గ్యాస్ కనెక్షన్లు ఇస్తాము. గ్యాస్ స్టవ్ ఉత్పత్తి చేసే యాజమాన్యాన్ని పిలిపించుకొని, రూ.400 నుండి రూ.500లు తక్కువ ధరకు ఇవ్వాలని అడిగాము. గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే సందర్భంలో సర్వీస్ ఛార్జ్ రూ.250లు తీసుకుంటున్నారు. దానిని గ్యాస్ కంపెనీ యజమాని లేదా డీలర్‌ను పిలిపించి రూ.50లు మాత్రమే తీసుకొని రూ.200 కన్సెషన్ ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కమీషనర్ గారు ఆ చర్యలు చేపడతారు. ఇంత గొప్ప పని ఇన్ని వందల కోట్లు ఖర్చు పెట్టి శ్యాచురేషన్ మోడ్‌లో గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని చూస్తున్నాము. దయచేసి మీ దగ్గర సమస్యలుంటే మా దృష్టికి తేస్తే సార్టవుట్ చేసే ప్రయత్నం చేస్తాము. ఒక గ్యాస్ డీలర్‌కు కొంత మందికి 30వేల నుండి 40వేలు కనెక్షన్లు ఉన్నాయి. కొంతమందికి 4వేలు కనెక్షన్లు ఉంటాయి. అసమానతలను తొలగించి దానిని రేషనలైజ్ చేసి ఇంకో రెండు మూడు వందల మందికి డీలర్‌షిప్

ఇవ్వాలని చెప్పడం జరిగింది. కొత్త కాబట్టి ఒక సంవత్సరం లోపు దీని స్ట్రీమ్‌లైన్ చేయాలని చూస్తున్నాము.

MR.SPEAKER: All the remaining questions are postponed.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్‌గారు రాష్ట్రంలో ఏర్పడిన తీవ్రమైన నీటి ఎద్దడి మరియు మంచినీటి సమస్యల నివారణ చర్యల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్యగారు రాష్ట్రంలో షెడ్యూల్డ్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికుల కనీస వేతనాల అమలు గురించి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడమైనది.

## జీరో అవర్

శ్రీ ఎ. వెంకటేశ్వర రెడ్డి: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జూరాల ప్రాజెక్టు కాని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కాని రామన్నపాడు కాని పూర్తిగా నీళ్లు లేక ఎండిపోవడం జరిగింది. ఆ జిల్లాలో ఉన్న రైతులకు ఇబ్బంది అవుతుంది. పశువులకు మరియు ప్రజలకు కూడా త్రాగడానికి నీళ్లు లేవు. చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక వారం రోజుల పాటు రైతులకు నీళ్లు ఇవ్వగలిగితే వేల ఎకరాలలోని పంటను కాపాడుకోగలుగుతాము. అసలే పాలమూరు జిల్లా అంటేనే కరువు జిల్లా అనే పేరు ఉంది. వేసిన కొన్ని ఎకరాలను అయినా కాపాడితే బాగుంటుంది. మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని సభ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాము. కర్నాటక రాష్ట్రంతో మాట్లాడి ఆల్‌మట్టి డ్యామ్ నుండి ఐదారు టిఎంసీల నీటిని తేగలిగితే ఈ మార్చి ఏప్రిల్, మే నెలల్లో పాలమూరు జిల్లాలోని ప్రజలు బ్రతికే అవకాశం ఉంది. ఎమ్ఎల్‌ఏ నిధులతో 400 అడుగులు బోరు వేసినా ఒక చుక్క రాని పరిస్థితి ఉంది. త్రాగడానికి ఇబ్బంది ఉంది. రైతులు అందరూ రోడ్డు మీద ధర్నా చేస్తున్నారు.

**11.10 ఉ.** కోయిల్‌సాగర్, రామన్నపాడు, జూరాల ప్రాజెక్టుకు సంబంధించిన రైతులకు వారం రోజుల పాటూ నీళ్లిచ్చి, వారి చేతికి వచ్చిన పంటను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రి గారు, జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులను ఒక డెలిగేషన్‌గా కర్నాటకకు తీసుకెళ్లి, వారిపై ఒత్తిడి తెచ్చి అయినా సరే 5-6 టీఎంసీల నీటిని పాలమూరు జిల్లాకు ఇప్పించే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి గారి ఆవేదనను అర్థం చేసుకున్నాము. వారు చెప్పిన విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఆ విషయమై తదుపరి చర్యలు తీసుకొని సభ్యులకు తెలియజేస్తాము.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి కరవు పరిస్థితుల దృష్ట్యా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారింది. ప్రత్యేకించి పాలమూరు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో రోజుకు దాదాపు ఏడు లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుంటే, మా కల్వకుర్తి నియోజకవర్గంలోనే లక్ష లీటర్లకు పైగా విజయ డెయిరీకి సరఫరా చేయడం జరుగుతుంది. ప్రభుత్వం మంచి ఆలోచనతో, పాల రైతులకు, ప్రతి లీటర్‌కి నాలుగు రూపాయల ఇన్సెంటీవ్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇంత కరవు ఉన్న పరిస్థితులలో కూడా, ప్రభుత్వం, ఈ సంవత్సరం మొదటి నెల 1వ తేది సెలవు అయినందున, 2వ తేదీ నాడు అన్ని పాల సెంటర్లకు ఒక ఉత్తరాన్ని పంపించారు. పాల రైతులకు ప్రతి లీటర్‌కి ఇస్తున్న ఆ నాలుగు రూపాయల ఇన్సెంటీవ్‌ను ఇవ్వలేకపోతున్నామని కార్పొరేషన్ అధికారులు పాల సెంటర్లకు ఉత్తరం పంపించారు. ఈరోజు రైతులందరూ కోరేది ఏమిటంటే, కరువు ఉంది, మేము చాలా ఇబ్బంది పడుతున్నాము, ప్రభుత్వం ఈ విషయమై గతంలో హామీ ఇచ్చి ఒక ముఖ్యమైన కార్యక్రమంగా తీసుకున్నారు కాబట్టి, ఆ నాలుగు రూపాయల ఇన్సెంటీవ్‌ను తక్షణమే అనౌన్స్ చేసి ప్రతి లీటర్ పాలకి, ఆ డబ్బుని విడుదల చెయ్యాలని కోరుతున్నారు. అదే విధంగా కరువును దృష్టిలో పెట్టుకొని ఫాడర్‌ను, గడ్డి విత్తనాలను ఉచితంగా సరఫరా చెయ్యాలని, పౌల్ట్రీ హౌస్‌కు ఏ విధంగా 70 శాతం రాయితీ ఇస్తున్నారో ఆ విధంగా డెయిరీలలో షెడ్స్ వేసుకోడానికి 75 శాతం రాయితీ ఇస్తే కరువు పరిస్థితులలో పాడిరైతులు ఇబ్బంది పడకుండా, గుడ్డిలో మెల్ల అన్నట్లుగా వారికి కొంత ఉపశమనం కలుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు వంశీచంద్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తప్పకుండా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ రాథోడ్ బాబూరావు : అధ్యక్షా, మా బోథ్ నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన జలపాతమైన కుంటల జలపాతం ఉంది. దానితోబాటు చుట్టుపక్కల మండలాలలో ఇంకా

6 జలపాతాలున్నాయి. వీటిని సప్త జలపాతాలు అని పిలుస్తారు. ఈ కుంటల జలపాతంతోపాటు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుంది కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాథోడ్ బాబూరావు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. ఆ విషయమై తగు చర్య తీసుకొని వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ చింతల రాంచంద్రా రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం జీఓ నెం. 58, జీఓ నెం. 59 లను జారీ చేసింది. జీఓ నెం. 59 ప్రకారం నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఫిరోజ్ గాంధీ నగర్‌లో మల్లేపల్లి ప్రాంతానికి సంబంధించి, జీఓ నెం. 1 ద్వారా 6.1.2016 న గజం రూ.1250/- చొప్పున లెక్కగట్టి 18000 గజాలకు సంబంధించి పేద ప్రజలకు పట్టాలు అందిస్తామని చెప్పడం జరిగింది. అదే రకంగా రాజ్‌భవన్ ముందు ఉన్నటువంటి మదర్సా మక్తా, రాజ్‌నగర్, మారుతీనగర్, గాయత్రిహిల్స్‌లో ఉన్నటువంటి వాటికి వాళ్లకు గజానికి రూ. 35,000/- గజానికి లెక్కకడుతున్నారు. వాళ్లు గత ఎనభై సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. వారు పేద మైనారిటీ సోదరులు. ఫిరోజ్‌గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్న వారికి గజానికి రూ. 1250/- చొప్పున రేటు కట్టారు, ఆ జీవోను సిటీలో ఉన్న ఖైరతాబాద్, సనత్‌నగర్, ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలకు వర్తింపచేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఎన్‌బీటి నగర్‌కు వచ్చి రెండు సార్లు బహిరంగసభ పెట్టడం జరిగింది. హరీష్‌రావు గారు కూడా వచ్చారు. అక్కడ పేద ప్రజలు నలభై, యాభై సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. అక్కడి వారికి, ఎండోమెంట్స్ ల్యాండ్స్ అని పట్టాలు ఇవ్వడం లేదు. కోర్టులో కేసు నడుస్తుంది. అక్కడున్న పేద ప్రజలు ముఖ్యమంత్రి గారికి విన్నవించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, మేము ఎండోమెంట్ శాఖాధికారులతో మాట్లాడి, గవర్నమెంట్ వైపునుండి అడ్వొకేట్‌ని పెట్టి, కేసును క్లియర్ చేసి, పట్టాలు ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. ఎల్‌బీనగర్, మారుతినగర్, ఎంఎస్ మక్త, ఫిల్మ్‌నగర్‌లో ఉన్నటువంటి 18 స్లమ్స్‌లోని పేదవారికి, రామకృష్ణనగర్, ఇందిరానగర్, గాయత్రిహిల్స్, వెంకటగిరి, కృష్ణా నగర్‌లో ఉన్న పేదవారికి రాత్రిపగలు నిద్రపట్టడం లేదు. వారికి పట్టాలు ఇవ్వమని అడుగుతున్నాము. ప్రభుత్వం తక్కువ రేటు కట్టి వారికి పట్టాలు ఇవ్వాలి. గవర్నమెంట్‌కు మున్సిపల్ ట్యాక్స్ రూపంలో రెవెన్యూ వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారిని, రెవెన్యూ మినిస్టర్ గారికి మీ ద్వారా ప్రార్థిస్తున్నాను. 40-50 సంవత్సరాల నుండి ఉంటున్న పేద ప్రజలకు జీఓ నెం. 59 ద్వారా గజానికి రూ. 1250/- కింద రేటు ఫిక్స్ చేసి ఏ రకంగా అయితే ఊరట కలిగించారో, అదే విధంగా మిగతా వారికి ఇచ్చినట్లయితే వారు డబ్బు కట్టి పట్టాలు పొందడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, రాంచంద్రారెడ్డి గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ విషయాన్ని సార్టవుట్ చేయడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : అధ్యక్షా, రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైన జిల్లా మా మహబూబ్‌నగర్ జిల్లా. మా జిల్లాలో ఏ గ్రామంలో చూసినా తాగడానికి మంచినీళ్లు లేవు. మహబూబ్‌నగర్ పట్టణంలో 10-15 రోజులకు ఒకసారి మంచి నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది. ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అయినా సరే, ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి ఈ నాలుగైదు నెలలు మంచినీళ్లపై దృష్టి పెట్టాలని, ఇతర ప్రాంతాల నుండి ట్యాంకర్ల ద్వారా నీళ్లు తీసుకొచ్చి సరఫరా చెయ్యాలని కోరుతున్నాను. పది విలీన గ్రామ పంచాయతీలలో అయితే 15 రోజులకొకసారి కూడా నీళ్లు రానటువంటి పరిస్థితి ఉంది. వాళ్లు నీళ్లు కొనుకొని తాగుతున్నారు. అందువల్ల జిల్లా మొత్తానికి సంబంధించి తాగునీటిని పర్యవేక్షించడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను అపాయింట్ చేయాలని కోరుతున్నాను. కృష్ణా పుష్కరాలు ఆగస్టులో వస్తున్నాయి. మా జిల్లాలో మన్యంకొండ దేవాలయం ఉంది. దానిపై దృష్టి పెట్టి నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తప్పకుండా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ : అధ్యక్షా, యావత్ భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా సరే, సమాజంలో సగానికి పైగా బీసి వర్గాల వారి సంక్షేమంపై దృష్టిసారించవలసిన అవసరం ఉంది. దాంట్లో భాగంగా గత నెల రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సందర్భంలో వెనుకబడిన తరగతులకు సంబంధించి నాయి బ్రాహ్మణులకు వెసులుబాటు కలిగించడానికి రాయితీలు ప్రకటించారు. నాయి బ్రాహ్మణులకు సంబంధించి బార్బర్ షాపులున్నాయి. ఆ షాపులకు సంబంధించి వాడే విద్యుత్‌ను కమర్షియల్‌గా కాక డొమెస్టిక్ యూజర్స్ క్రింద కన్సిడర్ చేస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం అధ్యక్షా.

**11.20 ఉ.** యావత్ తెలంగాణ రాష్ట్రంలో నివసించే నాయీ బ్రాహ్మణుల తరపున ప్రభుత్వాన్ని అభినందిస్తూనే మన సమాజంలోని బి.సి వర్గాలలో కూడా అనేకమంది  చేతివృత్తుల మీద ఆధాపడి బ్రతికేవారున్నారు కాబట్టి నాయీ బ్రాహ్మణులు వినియోగించుకునే విద్యుత్తును కమర్షియల్‌గా చూడకుండా డొమెస్టిక్‌గా ఏ విధంగా వెసులుబాటు కల్పించారో అదే విధంగా రజకులు, వడ్డెరలు, ఇంకా ఇతర రకాల చేతివృత్తుల వారికందరికీ రాయితీ కల్పించాల్సిన అవసరమున్నది.  ఎందుకంటే బి.సి వర్గాలలోని చాలా మందికి అసంతృప్తి, ఆవేదన ఉన్నది. మేం గ్రామాలలో తిరుగుతున్నప్పుడు బి.సి వర్గాల వారు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.  కాబట్టి బి.సి వర్గాలకు చెందిన వారందరినీ ఆదరించి అక్కున చేర్చుకోవాల్సిన అవసరమున్నది.  నిన్న ఆర్థిక శాఖామాత్యులుగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా బి.సిలకు గత సంవత్సరం కేటాయించిన నిధులకు ఈ సంవత్సరంలో కేటాయించిన నిధులకు పెద్దగా తేడాలేదు.  కాబట్టి కనీసం ఇప్పుడైనా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా చొరవ తీసుకొని బి.సి వర్గంలోని అన్ని కులవృత్తుల వారికి విద్యుత్తు రాయితీ కల్పించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు సంపత్ కుమార్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బానోతు మదన్‌లాల్: అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, అల్కాసాగర్ అని మూడు మీడియం ప్రాజెక్టులు తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.  ప్రస్తుతం ఈ మూడు ప్రాజెక్టులు దాదాపుగా డెడ్ స్టోరేజీకు వచ్చాయి. వైరాలోని ప్రాజెక్టుకు సంబంధించి 8 మండలాలలోని సుమారు 108 గ్రామాలకు తాగునీటిని అందించే ప్రాజెక్టు అయినప్పటికీ సదరు ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ 8 ఫీట్లు ఉండాల్సింది 3.7 అడుగులు మాత్రమే ఉన్నది.  అంటే ఇచ్చే మంచినీళ్లు మురుగునీటిగా మారిపోయి, నీళ్లు కలుషితమై సామాన్య ప్రజానీకం డయేరియా వంటి రోగాలబారిన పడుతున్నారు. కాబట్టి దయచేసి సాగర్ నుంచి 4 టి.ఎం.సిల నీటిని విడుదలచేసి ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులను నింపాల్సిన అవసరమున్నది. వాస్తవంగా సాగర్ నుంచి నీళ్లు తీసుకురావాలంటే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయం అయినప్పటికీ గౌరవ మంత్రివర్యులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కారం చేయకపోతే కనీసం పశువులకు కూడా తాగునీరు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల దయచేసి మానవత్వంతో ఆలోచనచేసి వెంటనే సాగర్ నుంచి నీటిని విడుదల చేయించాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బానోతు మదన్‌లాల్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! حیدرآباد میں وقفہ وقفہ سے مسلمانوں کے خلاف زہر افشانی اور دل آزار اقدامات سے ریاست اور شہر حیدرآباد کے حالات کو بگاڑنے کی کوشش کی جارہی ہے ۔کل رات سکندرآباد کے پارسی گٹہ میں واٹس اپ پر مسلمانوں کے مقدس مقامات کی بے حرمتی کی گئی ،اور مقامی لوگوں کے بیان کے مطابق جو اخبارات میں بھی آیا کہ جئے تلنگانہ واٹس اپ گروپ جس کا ٹی آر ایس کا ذمہ دار گیا نیشور نام کا کوئی شخص یہ بے حرمتی کیا، محمود گوڑہ، وارث گوڑہ ،چلکل گوڑہ، تمام علاقوں میں کشیدگی پھیل گئی ،لوگ پولیس اسٹیشن پر جمع ہو کر complain کئے ،اور کافی تعداد میں لوگوں نے احتجاج کیا۔مزید حالات بگاڑنے کے لئے بائک پر دو نوجوان جئے شری رام کے نعرے لگاتے ہوئے پھر رہے تھے جن کو پولیس نے بروقت گرفتار کیا۔ ہمارا مطالبہ یہ ہے کہ کسی بھی مذہب کے مذہبی مقامات کی بے حرمتی کرنے والوں کے خلاف سخت کاروائی کرنا چاہئے ۔لوگ وقفہ وقفہ سے مقدس مقامات کی بے حرمتی یا مسلمانوں کے خلاف دل آزار بیانات دیتے ہیں۔حکومت کا کام ہے کہ وہ سختی کے ساتھ ان لوگوں کا جائزہ لے اور ان کے خلاف سخت کاروائی کرے۔پارسی گٹہ کا جو واقعہ ہوا، وہ چلکل گوڑہ پولیس اسٹیشن کے حدود میں آتا ہے جہاں مقامی لوگوں نے رات میں complain کیا، اس complain پر فوری کاروائی کرتے ہوئے خاطیوں کو سخت سے سخت سزا دینی چاہئے تا کہ کسی بھی وقت دوبارہ لوگ ایسے اقدامات کرنے کی جرأت نہ کرسکیں اور شہر کا امن بھی برقرار رہ سکے۔میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس سلسلہ میں سخت کاروائی کے لئے کوشش کرے۔شکریہ۔

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు పాషా ఖాద్రీ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ హనుమంత్ షిండే: అధ్యక్షా, మారుమూల ప్రాంతంలో ఉన్న జుక్కల్ నియోజకవర్గానికి 2011లో ఒక ఐటిఐ ఇన్‌స్టిట్యూట్‌ని మంజూరు చేయాలని ప్రపోజ్‌చేస్తే ఐటిఐ బిల్డింగ్ మంజూరు చేశారు. అది గత సంవత్సరం పూర్తయింది.  కానీ ఐటిఐ ఇన్‌స్టిట్యూట్‌కి సంబంధించి అడ్మినిస్ట్రేటివ్  శాంక్షన్ కాలేదు.  కాబట్టి ఐటిఐ ఇన్‌స్టిట్యూట్‌కు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇప్పించి సిబ్బందిని కూడా నియమిస్తే రాబోయే విద్యా సంవత్సరంలో  అడ్మిషన్‌లు జరిగే అవకాశాముంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు షిండేగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లైస్ శాఖ పరిధిలో పనిచేస్తున్న హమాలీలకు సంబంధించిన విషయం. మొన్నటిరోజు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీలు ఇందిరా పార్కు దగ్గర వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా చేశారు.  హమాలీలకు చెల్లిస్తున్న కూలీ రేట్లకు సంబంధించి

ఇప్పుడు చెల్లిస్తున్న రేట్లకు అదనంగా 20 శాతం పెంచమని, రెండవది అన్ని మండలాలలో సివిల్‌సప్లైస్ గోడౌన్‌ల సామర్థ్యాన్ని పదివేల మెట్రిక్ టన్నులకు తగ్గకుండా ఏర్పాటుచేయాలని, అంతే కాకుండా సివిల్‌సప్లైస్ గోదాములలో పనిచేసే హమాలీల ద్వారానే ఆ శాఖలలో ఉండే పనులు చేయించాలని, మూడవది వారికి కూడా ఇ.ఎస్.ఐ వర్తింపజేయాలని, హైకోర్టులో ఒకకేసు పెండింగులో ఉన్నది కాబట్టి దానిని విత్‌డ్రా చేయించి వెంటనే ఇ.ఎస్.ఐ సౌకర్యం కల్పించాలని, అలాగే వారికి వెంటనే పి.ఎఫ్ స్లిప్పులను ఇచ్చి వెంటనే పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని, మరణించిన హమాలీ కుటుంబాలకు తక్షణమే పి.ఎఫ్, పెన్షన్, బోనస్ వంటివి కలుపుకొని వారందరికీ రూ.10వేలు చెల్లించాలని వారు ధర్నా నిర్వహించారు. అన్ని మండలాలలో సొంత గోడౌన్‌లను నిర్మించి హమాలీలకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన హమాలీలకు పెన్షన్ సదుపాయం కల్పించే ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్‌: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్.రవీంద్ర కుమార్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ జి. విఠల్ రెడ్డి: అధ్యక్షా, మొన్న 14వ తేదీ రాత్రి మన ఉస్మానియా మెడికల్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ నుంచి ఫైనల్ ఇయర్ వరకు ఇంటర్‌స్టేట్ క్రీడల కొరకు అమలాపురం వెళ్లారు. తిరిగి వచ్చేటప్పుడు నలుగురు మెడికల్ విద్యార్థులో ప్రమాదవశాత్తూ యాక్సిడెంట్ జరిగి ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించారు. ఇద్దరు విద్యార్థులు గాయపడగా అందులో ఒక విద్యార్థి ఆదిలాబాద్ జిల్లాలోని సాలేరు మండలం మహోసింగి గ్రామానికి చెందిన విద్యార్థి, ఇతను చాలా పేద కుటుంబానికి చెందినవాడు. కాబట్టి పేద మెడికల్ విద్యార్థికి ప్రభుత్వపరంగా ట్రీట్‌మెంటు తక్షణమే ఏర్పాటుచేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు గౌరవ ఆరోగ్య శాఖామాత్యులకు చెప్పారు. ఈ సందర్భంగా మరణించిన విద్యార్థుల కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు జి.విఠల్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోని 52 పరిశ్రమలలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు, కానీ వారికి కనీస వేతనం చెల్లించడం లేనందున చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి కనీస వేతనం కింద కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చెల్లించాలని కోరుతున్నాను. అంతే కాకుండా కాల పరిమితి ముగిసిన జి.ఓలను సవరణచేసి ఒక్కొక్క కుటుంబానికి రూ.15వేల జీవనభృతి ఇవ్వాలని, అలాగే కరవు భత్యం కూడా రూ.10.50 పైసలు ఇవ్వాలని, వారికి పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, బోనస్ వంటి సౌకర్యాలను తక్షణమే కల్పించాలని కోరుతున్నాను. ఈరోజు లక్షలాది మంది కార్మికులు లేబర్ కమీషనర్ ఆఫీసు ముందు ధర్నా చేయడం కోసం కదిలొచ్చారు. కార్మికులకు రెక్కాడితే గానీ డొక్కాడని శ్రమ శక్తి మీద జీవనం సాగిస్తున్న అసంఘటిత కార్మికులకు తక్షణమే కనీస వేతనాలు చెల్లించాలి. అంతే కాకుండా మూసివేసిన ప్రభుత్వరంగ సంస్థలను వెంటనే తెరిపించి కార్మికులను ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

**11.30 ఉ.** శ్రీ మంచి రెడ్డి కిషన్ రెడ్డి: అధ్యక్షా, నా నియోజకవర్గంలోని హయత్ నగర్ మండలంలో గల కుంట్లూరు, పసుమాముల, తారామత్‌పేట గ్రామాల్లోకి ఎల్.బి. నగర్ నియోజకవర్గ సీవరేజీ రావడం జరుగుతోంది. గతంలో కూడా ఈ విషయమై విజ్ఞప్తి చేశాను. కానీ, ఆ విషయాన్ని పట్టించుకున్న పాపన పోలేదు. ముఖ్యంగా జీహెచ్‌ఎమ్‌సి, సీవరేజీ రెండు కూడా సమన్వయంతో డబ్బును స్యాంక్షన్ చేయాల్సి ఉంది. ఆమేరకు డబ్బులు స్యాంక్షన్ చేశామని చెబుతున్నా ఆ పనులను టేకప్ చేయడం లేదు. రోజు వారి లెక్కల ఆధారంగా రూ.29 కోట్లు అవసరమని చెబుతున్నారు. కానీ, ఇది ఇంచుమించుగా రూ.35 కోట్ల రూపాయలకు చేరుతోంది. ఈ సమస్య గత నాలుగైదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నది. ఆ నాలుగైదు గ్రామాలు రాత్రి సమయాల్లో దోమలు, దుర్వాసనతో అనేక ఇబ్బందులకు గురౌతున్నాయి. నిధులను ఎప్పుడు విడుదల చేస్తారనే విషయాన్ని, ఎప్పటి నుండి పనులను చేపట్టి, ఎప్పటికి పూర్తి చేస్తారనే విషయాలను తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, జీరో అవర్‌లోని ప్రశ్నలకు నోట్ చేసుకున్నామనే సమాధానం కాకుండా పరిష్కారం వచ్చే విధంగా చర్యలు ఉండాలని కోరుతున్నాను.

నేను చెప్పే విషయాన్ని గురించి ఇరిగేషన్ శాఖ మాత్యులు వినాలని కోరుతున్నాను. నూతనంగా ఏర్పడిన లిఫ్ట్ ఇరిగేషన్ కింద

ఉన్నటువంటి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్లో, ఇళ్లను, భూమిని కోల్పోయిన వాళ్లకు ఆ రిజ్వరాయర్లలో చేపలను, రొయ్యలను పెంచుకునే విధంగా లైసెన్స్లను జారీ చేసి వారికి జీవనోపాధిని కలుగజేసే విషయమై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో చెరువులకు మత్స్య కార సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వాటి ద్వారా ఉపాధి కలుగుతోంది. రిజర్వాయర్ల విషయంలో పెద్దఎత్తున వేలాది ఎకరాల్లో రైతులు భూమిని కోల్పోయారు. కావున, ఆవిధంగా భూమిని కోల్పోయిన రైతులకు చేపలను, రొయ్యలను పెంచుకోవడానికి తప్పకుండా లైసెన్స్లు ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. ఇండివిడ్యువల్గా వృత్తిని నేర్చుకున్న వారికి ఎక్సైజ్లో టిఎఫ్టి లైసెన్స్లు ఇస్తున్న విధంగా, రిజర్వాయర్లల్లో భూమిని కోల్పోయిన నిర్వాసితులకు లైసెన్స్లను ఇవ్వాలని కోరుతున్నాను. ఆర్థికశాఖ మరియు ఇరిగేషన్ శాఖ మంత్రులను సమాధానాన్ని ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రోజు ఎక్కడ చూసిన క్యాట్ఫిష్ చేపలను అధికంగా పెంచుతున్నారు. మా నియోజకవర్గంలో అలా చేపలను పెంచేవారిపై చర్యలను చేప్పటినప్పటికి ఆ మరుసటి రోజు నుంచే మరల పెంచుతున్నారు. దానిని అరికట్టే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. ఇక్కడ ఉన్న మా ఒక సభ్యుడు అధికార పార్టీ వారు తమ అధికారాన్ని అడ్డం పెట్టుకోని ఈ విధంగా చేస్తున్నారని తెలియజేస్తున్నారు. వీటిని వెంటనే అరికడుతూ.....

(ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ టి. హరీశ్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి డి.కె. అరుణ గారు చెప్పిన అంశాన్ని నోటు చేసుకున్నాము.

(ఈ దశలో అరుణ గారు మా మైక్ మధ్యలోనే కట్ చేయబడిందని తెలుపగా మీరు ఔట్ ఆఫ్ కాంటెక్స్ట్ లోకి వెళ్లడం వల్ల మీకు మైక్ని కట్ చేశామని గౌ.స్పీకర్ గారు చెప్పడం జరిగింది)

శ్రీ పి. మధూకర్ : చెరువు చల్లగా ఉంటే ఊరు చల్లగా ఉంటుందనే నానుడి మన తెలంగాణలో ఉంది. చెరువులకు జీవం పోసినందున, ఇరిగేషన్ శాఖకు మంత్రిగా హరీశ్ రావుగారిని నియమించినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు. లోయర్ మానేరు డౌన్ స్ట్రీమ్లో మానేరుపై చెక్ డ్యామ్లను నిర్మిస్తే మంచిదనే సూచనను చేస్తున్నాను. మా దగ్గర చెరువులు, వాగులు, కుంటుల నుంచి నీరు వృధాగా పోతున్నది. కావున, ఆ వృధాగా పోతున్న నీటిని అరికట్టి మా ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలనే సూచనను వ్యక్తం చేస్తున్నాను. చెరువు కట్టలు గ్రామానికి, గ్రామానికి అనుసంధానంగా ఉంటున్నందున చెరువు కట్టల వెడల్పు ప్రస్తుతం ఉన్న మూడు మీటర్ల నుంచి ఆరు మీటర్లకి పెంచినట్లైతే గ్రామాల మధ్యన కనెక్టివిటి పెరుగుతుందనే సూచనను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు పుట్ట మధూకర్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

جناب ٹی راجا سنگھ (Janab T.Raja Singh): اسپیکر صاحب! آج مجھے بات کرنے کا آپ نے جو مجھے موقع دیا، میں دل سے آپ کا شکریہ ادا کرتا ہوں۔صاحب! جب پہلی بار اسمبلی میں میں نے قدم رکھا تھا تو میرا پہلا subject تھا Dhoolpet Rehabilitation, اور میں آپ کے ذریعہ ہریش راؤ صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ اس وقت بھی آپ نے میرا point note کیا تھا لیکن آج تک اس پر کوئی کام نہیں ہوا۔صاحب! دھول پیٹ میں آج Excise کا اتنا ظلم چل رہا ہے کہ کم سے کم 15-20 لوگوں پر پی ڈی ایکٹ لگا کرانہیں گرفتار کرلیا گیا۔آج دھول پیٹ کے رہنے والوں کی مہربانی سے میں ایم ایل اے بن کر یہاں پہنچا ہوں، لیکن آج ان کے لئے میں کوئی انصاف نہیں کر سک رہا ہوں۔جب بھی میں نے چیف منسٹر صاحب سے دھول پیٹ کے بارے میں بات کی تو انہوں نے بہت ہی اچھے الفاظ میں کہا کہ ہاں، میں دھول پیٹ کو جانتا ہوں، اب سے نہیں، برسوں سے میں دھول پیٹ کی تاریخ کو جانتا ہوں، اور میں بھی چاہتا ہوں کہ دھول پیٹ میں ایک نئی تبدیلی آئے، اور اس کے لئے میں ایک اچھی ٹیم بنا کر دھول پیٹ کے لئے پچاس یا سو کروڑ، جتنا بھی ہو سکے، میں خرچ کر کے دھول پیٹ کے rehabilitation کے لئے کام کروں گا بول کر انہوں نے مجھے تیقن دیا تھا۔لیکن آج تک Dhoolpet Rehabilitation کے لئے کسی قسم کا کوئی کام شروع نہیں کیا گیا۔صاحب! آج دھول پیٹ کے لوگ کھانے کھانے کے لئے ترس رہے ہیں۔میں آپ کے ذریعہ چیف منسٹر صاحب اور یہاں موجود تمام ہی منسٹرس سے گزارش کرنا چاہتا ہوں کہ Dhoolpet rehabilation کے لئے فوری ایک ٹیم بنائی جائے، کیونکہ دھول پیٹ کو حکومت کا اگر صرف ایک support مل جائے تو ہم دھول پیٹ کی پوری تاریخ کو بدل سکتے ہیں۔میں آپ سے گزارش کرنا چاہتا ہوں کہ جب تک Dhoolpet rehabilitation کے لئے کوئی کام نہیں ہوتا تب تک Excise کے جو ظلم ہو رہے ہیں، وہ بند کریں تو اچھا ہوگا۔شکریہ۔

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు **రాజాసింగ్** గారు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ప్రతి నియోజకవర్గానికి ఒక లక్ష ఎకరాలకు నీళ్లిస్తామన్న తరుణంలో భాగంగా వారి ప్రయాణం సాగుతోంది. నా ఆర్మూర్ నియోజకవర్గంలో 12 లిఫ్టుల ద్వార 33,498 ఎకరాలకు నీరు అందుతోంది. అదే విధంగా మరో నాలుగు కొత్త లిఫ్టులకు ప్రతిపాదనలు పంపాము. ఆ 12 లిఫ్టుల ద్వారా మా నియోజకవర్గంలోని 35వేల ఎకరాలకు దాదాపుగా ఉన్న భూమిలో సగభాగానికి నీళ్లొస్తున్నాయి. ఈ లిఫ్టుల మరమ్మత్తులకు, మోటార్ రిపేర్లకు, ఇన్టేక్ వాల్స్, పైప్లైన్స్ నిర్మాణానికి రూ.40 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. కావున, ఆ నిధులను వెంటనే మంజూరు చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా .........

శ్రీ టి. హరీశ్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏ.జీవన్ రెడ్డి గారు తన నియోజకవర్గంలోని 12 లిఫ్టుల గురించి గతంలోనే ప్రతిపాదనను ఇచ్చారు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా తగిన చర్యలు తీసుకొని వారికి తెలియజేస్తాను.

**11.40 ఉ.**

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ چیز لانا چاہ رہا ہوں کہ جس طریقہ سے گرمی بڑھتی جا رہی ہے، شہر حیدرآباد اور تمام GHMC areas میں پانی کی قلت دن بہ دن بڑھتی جا رہی ہے۔ تو میرا آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ ہے کہ آپ ہر MLA constituency کے اندر 20,20 بور ویلس دیں تا کہ جہاں پر بھی water table زمین کے اندر ہو، ہم وہاں پر بور کر کے اور tanks لگا کر پانی کی برابر سربراہی کر سکیں کیونکہ آج پانی کا pressure نہیں آ رہا ہے۔ اور میں آپ کے ذریعہ جناب ہریش راؤ صاحب کی توجہ چاہوں گا اور ان سے یہ کہنا چاہوں گا کہ بڑھتے ہوئے گرما کو دیکھ کر حیدرآباد ٹریفک پولیس ہیلمٹ کے لئے جو ظلم کر رہی ہے، اس ہیلمٹ کے لزوم کو گرما ختم ہونے تک relax کیا جائے۔ عوام کا پہلے ہی گرمی کی وجہ سے سر پک رہا ہے، ہیلمٹ پہن کر گرما شروع ہونے سے پہلے ہی لوگوں کی حالت بری ہو جا رہی ہے۔ تو میرا آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ ہے کہ گرما ختم ہونے تک اس ہیلمٹ کے لزوم کو relax کیا جائے۔

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు బలాలా గారు రెండు విషయాలు చెప్పడం జరిగింది. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దుర్గం చిన్నయ్య ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో బెల్లంపల్లి నియోజకవర్గంలో సింగరేణి సంస్థను 1926వ సంవత్సరంలో మొదలు పెట్టడం జరిగింది. కాల క్రమేణా అక్కడ ఉన్న బొగ్గు బావులు మొత్తం మూత పడి వేరే ప్రాంతానికి తీసుకుపోవడం జరిగింది. అక్కడ సింగరేణి సంస్థ మొదలు పెట్టినప్పుడు 100 ఎకరాల భూమిని లీజుకు తీసుకోవడం జరిగింది. ప్రస్తుత సమయంలో అక్కడ సింగరేణి బొగ్గు బావులు లేవు. సింగరేణి కార్యకలాపాలు ఏమీ జరగడం లేదు. కానీ, గత 100సంవత్సరాల నుండి ఇళ్లు కట్టుకుని వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు గాని, అక్కడ నివసిస్తున్న 70–80వేల ప్రజలకు గాను ఒక ఇంటికి కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు. అక్కడ ఉన్న భూమి సింగరేణికి సంబంధించిన భూమి కాబట్టి, ఏ కట్టడాలు చేసినా మున్సిపాలిటీ వారు పర్మిషన్‌లు ఇవ్వడంలేదు కాబట్టి, అక్కడి ప్రజలు మున్సిపాలిటీ వారికి పన్నులు కట్టడం లేదు. ఈ విషయాన్ని గత సభలో కూడా తమరికి విన్నవించుకోవడం జరిగింది. కానీ, ఆ సమస్య అక్కడే ఉంది. కాబట్టి, బెల్లం పల్లి పట్టణంలోని ఇళ్లకు పర్మిషన్లు ఇచ్చి, అక్కడ ఉన్న భూమిని ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకోవచ్చని తమరి ద్వారా సంబంధిత మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ హరీష్ రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ః అధ్యక్షా, ఉప్పల్, రామాంతపూర్, బాగాయత్ రైతులకు సంబంధించినటువంటి వేలాది ఎకరాల భూముల్ని వందలాది రైతుల నుండి పది సంవత్సరాల క్రితమే మూసీ నది సుందరీకరణ గురించి సేకరించారు. అదే విధంగా అక్కడ ఒక ఎస్టీపీ ప్లాంట్ కొరకు కూడా భూమిని సేకరించారు. ఈ మధ్యలోనే మెట్రో రైలుకు కూడా ఆ భూమి నుండే పెద్ద ఎత్తున భూమి ఇచ్చిన విషయం తెలిసిందే. హెచ్.ఎమ్.డి.ఎ. అధికారులు ఆ రైతులకు సంబంధించి ఆ భూమిని అభివృద్ధి చేసి ఇస్తామని మోడల్ పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని సంవత్సరాలుగా తీసుకుని రోజులు గడుస్తున్నప్పటికీ ఉప్పల్, రామాంతపూర్, బాగాయత్ రైతులకు తిరిగి ఇవ్వకపోవడం వలన అనేక రకాల ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కోవడం జరుగుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి రెండు మూడు సార్లు తీసుకెళ్లడంతోబాటు సత్వరమే పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దీనికి సంబంధించి కొంత మంది రైతులు మరణించడం కూడా జరిగింది. కాబట్టి, ఈ సమస్యను మనం తొందరగా పరిష్కరిస్తే వందలాది రైతులు బాగుపడే అవకాశం ఉంది. ఒకవైపు మెట్రో పనులు పూర్తి కావస్తున్నాయి. మరోవైపు మూసీ సుందరీకణకు కూడా కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తున్నారు. రైతులకు సంబంధించిన మాడల్ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాబోయే కాలంలో మరికొంత మంది రైతులు భూములను ఇచ్చే అవకాశం ఉంటుంది.

శ్రీ హరీష్‌రావు ః గౌరవ శాసన సభ్యులు ప్రభాకర్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

جناب شکیل (Janab Shakil): اسپیکر صاحب! آج ریاست تلنگانہ میں اگر Industries میں کوئی important issue ہے تو وہ ہے سب سے قدیم ریاست تلنگانہ کی جو نظام شوگر فیکٹری ہے، اس کا ایک بہت اہم مسئلہ ہے، عالی جناب چیف منسٹر صاحب جو تلنگانہ sugarcane farmers کو بہت بڑے پیمانہ پر مدد کرتے ہوئے تقریباً 60 کروڑ روپے کسانوں کے تلنگانہ حکومت کی جانب سے چکائے گئے، میں بودھن کے تمام رعیت کی طرف سے ہمارے چیف منسٹر صاحب کا شکریہ ادا کرتے ہوئے چیف منسٹر صاحب سے ادباً گزارش کرتا ہوں کہ نظام شوگر فیکٹری کے جو ملازمین ہیں تقریباً پانچ مہینے ہو گئے، ان کی تنخواہیں نہیں آ رہی ہیں، ہمارے عید چلے گئے، وہ لوگ ان کے بچوں کے اسکول کے فیس نہیں بھر سکے، امتحانات نہیں لکھ سکے، ملازمین کافی مشکل میں ہیں، میں چیف منسٹر صاحب سے گزارش کر رہا ہوں کہ جب 60 کروڑ روپے رعیت کو چکائے گئے تو ملازمین کے تقریباً ڈھائی تین کروڑ روپے میدک، بیجلی اور بودھن حلقوں کے ملازم ہوں گے، میں سی ایم صاحب سے ادباً گزارش کرتا ہوں کہ وہ اس سلسلہ میں اپنا فیصلہ لے کر ان کی تنخواہیں چکائیں۔ شکریہ۔

శ్రీ హరీష్‌రావు : గౌరవ సభ్యులు షకీల్ అహ్మద్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ చిట్టెం రామ్మోహన్ రావు : అధ్యక్షా, మా మక్తల్ నియోజక వర్గానికి దేవర-కద్ర మధ్యలో రామన్‌పాడు రిజర్వాయరు ఒకటి ఉంది. ఇది జూరాల ప్రాజెక్టుకు అనుసంధానంగా ఫేజ్-2లో ప్రవహిస్తూ ఉంటుంది. ఇప్పుడు దాదాపు ఎండిపోయింది. దానిని మరల బాగుచేసుకుంటే నీళ్లు ఎక్కువగా నిల్వ చేసుకోడానికి ఆస్కారం ఉంటుంది. జిల్లా హెడ్ క్వార్టర్‌కి గాని, మా గ్రామాలైనటువంటి ఆత్మకూరు, అమరచింత వంటి చుట్టు ప్రక్కల గ్రామాలకు నీళ్లు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయమై మంత్రి గారు స్పందించి తగు చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నాను.

శ్రీ హరీష్‌రావు : గౌరవ శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి గారు మంచి సూచన చేశారు. తప్పకుండా పరిశీలించి తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ కె. విద్యాసాగర్ : అధ్యక్షా, నేను అడగబోయే ప్రశ్న ఇప్పుడే అహ్మద్ షకీల్ గారు కూడా అడిగారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన సమస్య మా దగ్గర కూడా ఉంది. దాదాపు 20-30 సంవత్సరాల నుండి రైతులంతా చెరుకు పండించడానికి అలవాటు పడిపోయారు. ప్రైవేటు పరంగా తీసుకుని షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వ పరంగా నడుపుతామని హామీని కూడా ఇచ్చాము. కాబట్టి, ఈ ఫ్యాక్టరీని నడిపించి రైతులను ఆదుకోవాలి. చెరుకు పండించడమే కాకుండా పంటను లాభాల బాటలో తీసుకు రాడానికి కూడా రైతులు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకుని ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని నడపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ హరీష్‌రావు : గౌరవ శాసన సభ్యులు శ్రీ విద్యాసాగర్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ : అధ్యక్షా, ఇది వరంగల్ జోన్ ఇన్‌స్పెక్టర్లకు సంబంధించిన విషయం. 2014 సంవత్సరంలో విడుదల చేసిన జి.ఓ.54 లో ఇన్‌స్పెక్టర్లకు సంబంధించి క్లరికల్ తప్పిదం వలన 80మంది సి.ఐ.లు డి.ఎస్.పిలుగా ప్రమోషన్లు పొందే అవకాశం పోయింది. 1989-91 బ్యాచ్‌కిసంబంధించి 80మందిలో 20మందికి రోస్టర్ విధానంలో పదోన్నతులు లభించాయి. కానీ 60మందికి మాత్రమే పదోన్నతులు లభించలేదు. వారు సామూహిక సెలవులో వెళ్లాలని కూడా నిర్ణయించుకున్నారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినా వారు తగిన చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు. కాబట్టి, సంబంధిత మంత్రివర్యులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ హరీష్ రావు : గౌరవ శాసన సభ్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

11.50 ఉ.

శ్రీ ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి : అధ్యక్షా, జనగామ నియోజక వర్గం భారతదేశంలోనే డ్రాట్ నియోజకవర్గంగా రికార్డ్ ప్రూఫ్‌గా ప్రభుత్వం గుర్తించి కరువు మండలంగా ప్రకటించడమైనందున ప్రభుత్వానికి ధన్యవాదములు. కానీ మంచినీళ్ల కోసం ప్రభుత్వం ఫండ్స్‌ను రిలీజ్ చేశారో, ఆ ఫండ్స్ రాక ఇబ్బందులు పడుతున్నారు. ఫిబ్రవరి మాసంలోనే మంచి కొరత వచ్చినందున నియోజకవర్గంలోని 5 మండలాలను రివ్యూ చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాము. వీటి కోసం నిధులు 2,50లక్షలు రూపాయలు కాగా కేవలం రూ.37లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. దయచేసి వెంటనే మంచినీరు ఇస్తే తప్ప ప్రజలు తేరుకునే స్థితి లేదు. మంచినీటి సమస్య తీరే పరిస్థితి లేదు. మంచి నీటి సమస్య తీరాలంటే గురజకుంట నుంచి దూల్‌మిట్ట వరకు 5 చెక్‌డ్యామ్‌లను నిర్మిస్తే కొంత వరకు నీటి ఎద్దడి తీరుతుంది. అలాగే జనగామ మండలంలో చిడకుదూర్ నుంచి యశ్వంత్‌పూర్ వరకు 5 చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తే ఆ పరిసర ప్రాంత గ్రామాలకు చాలా వరకు త్రాగునీటి సమస్య తీరే అవకాశం ఉంటుంది. కనుక దయచేసి ఈ విషయాన్ని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి గారు తెలిపిన చెక్ డ్యామ్‌ల అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి : అధ్యక్షా, పాలమూరు జిల్లాలో నారాయణపేట నియోజక వర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అందరికీ తెలిసిన విషయమే. గత 16 రోజుల నుంచి నారాయణ పేట మున్సిపాలిటీలో డ్రింకింగ్ వాటర్ రావడం లేదు. సత్యసాయి వాటర్ ప్రాజెక్టును ఎల్ అండ్ టి సంస్థ వారు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. కానీ మోటర్లు చెడిపోయినందున నీరు రావడం లేదని వారు చెబుతున్నారు. అందరి డిమాండ్ ఏమిటంటే, సత్యసాయి స్వామిజీ వారు మంచి ఉద్దేశంతో మంచి నీటి కోసం ఈ ప్రాజెక్టును చేపట్టారో దానిని కంటిన్యూ చేసి త్వరగా ఆ వాటర్ నారాయణ పేట మున్సిపాలిటీ ప్రజలందరికీ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు వారి నియోజకవర్గకేంద్రంలో మంచినీటి సమస్య గురించి ప్రస్తావించారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తప్పకుండా తగిన పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాము.

MR. SPEAKER: Now Tea Break for 10 minutes.

(The House then adjourned at 11.52 AM)

12.20 మ. (The House re-assembled at 12.21 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR. SPEAKER: Please resume your seats.

ప్రకటన

కోత తీర్మానముల స్వీకరణ గురించి

Re: Receipt of Cut-Motions.

MR. SPEAKER: I am to announce to the House that the Cut-Motions to the Demands for Grants in respect of the Budget for 2016-17 will be received up to 2.00 P.M on 26th March, 2016.

Now, Discussion on Demands. K. Jana Reddy garu.

## 2016-2017 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు) పై-సాధారణ చర్చ (మొదటి రోజు)

**శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, నూతన రాష్ట్రంలో మూడవ సారి బడ్జెట్‌పైన ప్రతిపక్షనాయకుడిగా మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పాత్ర నిర్వహిస్తున్నందుకు నాకు సంతోషంగా ఉన్నది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, తెలంగాణ ప్రజల చిరకాల కోరికలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనేకమంది ఉద్యమాలు చేశారు. అనేకమంది అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి కృషి చేశారు. వారందరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా ఎన్నో ఉద్యమాలు జరిగినా, ఎంతో మంది పోరాటం చేసినా, అనేక సంవత్సరాలుగా ఆవేదన మిగులుతూ వస్తున్నది. ఈ తరుణంలో 2013లో ఉన్నటువంటి యు.పి.ఏ ప్రభుత్వం సోనియాగాంధీ, ప్రణబ్‌ముఖర్జీ గారి ఆధ్వర్యాన తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ ప్రజల అకాంక్షలను నెరవేర్చడానికి తీసుకున్నటువంటి సాహసోపేతమైన నిర్ణయానికి తెలంగాణ ప్రజల పక్షాన, ఈ శాసన సభ పక్షాన వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ ప్రజలందరూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వారికి తగిన అభివృద్ధి వస్తుందని ఆశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నూతన సంస్కృతికి వారధి అవుతుందని, నూతన సాంప్రదాయాన్ని ఒకనూతన ఒరవడిని సృష్టించి భారతదేశంలోనే ఒక అగ్రగామి రాష్ట్రంగానే కాకుండా ఆదర్శ రాష్ట్రంగా ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని ప్రజలు ఆశించారు. అందుకు అనుగుణంగానే ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వివిధ పార్టీలు హామీలిస్తూ ఎన్నికలకు వెళ్లారు. ఆ విధంగా ప్రజాస్వామ్యంలో ఉన్న ఈ పార్టీలపై నాడు ప్రజల్లో ఉన్నటువంటి విశ్వాసం టిఆర్‌ఎస్ పార్టీపైన ఉండడం వలన వారు ప్రభుత్వంలోకి రావడానికి అవకాశం కలిగింది. ప్రజలు వారికి సహకరించిన విషయం మరువరానిది. ఆ ప్రభుత్వాన్ని కూడా మేము అభినందించి ఆహ్వానించాము. అది ప్రజాస్వామ్య స్ఫూర్తి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఇక ముందు ఎప్పుడూ మేమే అధికారంలోకి రావాలని అనుకోకూడదు. ప్రజలను ఆశించినది పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉండాలి. ఈ రోజు మేము ప్రతిపక్షంలో ఉన్నా ఆ ఆశయాన్ని పూర్తి చేయాలన్నది మా అందరి యొక్క ఆకాంక్ష, ఆలోచన. అందుకు ప్రభుత్వానికి సహకరించడానికి గానీ, ప్రజలు ఆశించిన విధంగా పాలనను అందించడానికి, ప్రభుత్వం ముందుకు సాగుతుంటే మేము తప్పనిసరిగా సహకరిస్తూ వారికి తగినటువంటి సలహాలు ఇస్తాము. కానీ, ఇదే పరిస్థితుల్లో ప్రజలు ఆశించిన విధంగా లేకున్నా, వారు ఆశించిన పద్ధతుల్లో నడవకుండా సత్యాలకు, వాస్తవాలకు దూరంగా ఉన్నా, వాటిని ప్రతిపక్షంగా ప్రజాస్వామ్యంలో మా పాత్ర నిర్వహించి ఆ ప్రభుత్వాలకు తెలియజేయడం మా వంతు పాత్రగా వ్యవహరిస్తాము. మేము వ్యక్తిగతంగా మా గొప్పతనానికి తెలియజేయడానికి కానీ, లేక మా పార్టీ యొక్క గొప్పతనాన్ని తెలియజేయాడానికి ఇవన్నీ చెప్పడం లేదు. ఈ ప్రజాస్వామ్యంలో మా వంతు పాత్ర నిర్వహించి ప్రజల బాధలను, ప్రజల సమస్యలను ప్రభుత్వం ముందుకు తెచ్చి వాటిని పరిష్కరించే విధంగా, వారిని ఒప్పించి మెప్పించడానికి, అర్థం చేయడానికి అవగాహన చేయడం కోసమే మేము మాట్లాడుతున్నాము తప్ప కేవలం ఈ ప్రభుత్వం మీద ఏదో మాట్లాడి, రాజకీయంగా విమర్శించాలనే ఉద్దేశ్యం మాకు లేదు. అదే విధంగా ప్రభుత్వం కూడా అదే ధోరణిలో వ్యవహరించాల్సినటువంటి అవసరం ఉన్నది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేయునదేమనగా రాజకీయ పార్టీలు నూతన ఒరవడులను సృష్టించాలనీ, ముందుగా ఈ ప్రభుత్వానికి, నాయకుడికి గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో వేరే పార్టీలు ఉండకూడదని ఒక్కొక్కసారి కొందరు మంత్రులు మాట్లాడుతున్నారు. ఇలా చేయడం ప్రజాస్వామ్యమా? ప్రభుత్వం యొక్క తీరు ఇదేనా?

** An asterisk before the name indicates confirmation by the Member.

12.30 ప. ఈ రాష్ట్రంలో వేరే పార్టీ ఉండకూడదు, ఈ రాష్ట్రంలో ఇంకో పార్టీ నిలవకూడదు. ఇది ప్రజాస్వామ్యమా, ఇది ప్రభుత్వం యొక్క తీరా అధ్యక్షా? అంటే ఇంకో పార్టీ ఉండకుండా ఉండడానికి వచ్చారా లేక ప్రజలు ఆశించిన విధంగా చేయడానికి వచ్చారా? ఈ విషయాన్ని ఒకసారి కాదు పైగా ఏ పార్టీని అభిమానిస్తే ప్రజలు ఆ పార్టీని అభిమానించడంలో తప్పు లేదు. ప్రజలు ఆదరించినటువంటి పార్టీ ప్రభుత్వ పక్షాన వుండడం తప్పు లేదు. కానీ రోజుకోసారి పార్టీలలో ఎన్నికలు వచ్చినా లేక ఎన్నికలు రాకున్నా సరే ఏ పార్టీ ఇక్కడ వుండడానికి వీలు లేదు, లేదా ఏ పార్టీకి ఓట్లు అడగడానికి వీలు లేదు అనేది ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ ధోరణికి నిజంగా ఒక సంకేతం. అయినా మేము అప్పుడప్పుడు కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం కాస్త అభివృద్ధి చేసే విషయంలో ఆవేశంలో మాట్లాడుతున్నారని భావిస్తూ సంయమనం పాటిస్తున్నాం లేక సర్దుకుంటున్నాం, అంతేకాని ఆ మాటల ఒరవడిని రెండింతలు సృష్టించలేక కాదు. మూడింతలు అటాక్ చేయలేక కాదు. దాంతో ఉపయోగం ఏమీ లేదు. పక్క అసెంబ్లీలో మాట్లాడుతున్నటువంటి తీరు జరుగుతున్నటువంటి వ్యవహారాన్ని మీరు చూస్తే ఈ శాసనసభలో అటువంటి పరిస్థితి రాకుండా చూడడానికి ప్రతిపక్షాలైన మేము ప్రత్యేకంగా నా పార్టీ ప్రయత్నం చేయడమే దీనికి కారణం అని చెబుతున్నాను అధ్యక్షా. (చప్పట్లు)

ఒకొక్కసారి ఏదో మెజారిటీ వున్నదన్నటువంటి పరిస్థితుల్లో ఊహించినా....... మీ అందరికీ తెలుసు ఒకేఒక్క శాసనసభ్యురాలిగా జయలలిత వున్నటువంటి పరిస్థితుల్లో జయలలితను బయటకు పంపినా తిరిగి ప్రభుత్వంలోకి వచ్చి కొనసాగుతున్నటువంటి సంగతి మీ అందరికి తెలుసు. ప్రజాస్వామ్యంలో ఇద్దరు పార్లమెంటు సభ్యులు లేనటువంటి బి.జె.పి. పార్టీ అత్యంత మెజారిటీతో ఇవాళ అధికారంలో కొనసాగుతున్న విషయం మనందరికీ తెలుసు. అందుకని అధికారం శాశ్వతం కాదు. ప్రజా సమస్యల కొరకే మనం వున్నది. ఆ సమస్యల మీద పట్టుదలతో పని సాధించడమే మన వంతు. ఇందులో నిజానిజాలను చెప్పుకొనేటప్పుడు మొట్టమొదటిసారిగా ప్రజాసామ్య స్ఫూర్తి, రాజ్యాంగ స్ఫూర్తి ఆ తరువాత ఆత్మాభిమానం. మన సభా నాయకుడు ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేటప్పుడు ఏదైతే ఆత్మాభిమానం అని ప్రత్యేకంగా పదే పదే చెప్పినటువంటి విషయం వుందో ఇది అందరికీ వర్తిస్తున్నటువంటి విషయం. సభా నాయకులు, మొత్తం సభ్యులందరూ గమనించాల్సినటువంటి విషయం. ఆత్మాభిమానంతో కూడుకుని, ప్రజాస్వామ్య స్పిరిట్‌తో రాజ్యాంగ బద్ధంగా స్వపరిపాలన స్వయం పరిపాలన సకల జనులు ఆశించినటువంటి రాష్ట్ర అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా ఈ సభ ముందుకు సాగాలని చెప్పి నా విజ్ఞప్తి అధ్యక్షా. ఆ విధంగా సభ ముందుకు పోతున్నదా లేదా అని సభ్యులందరూ మనమందరం గమనించాల్సినటువంటి విషయం. ముఖ్యంగా మూడు మాటలు ఇది చెప్పడంతోపాటు బడ్జెట్ అంశాలను, విషయాలను మీ ముందు వుంచడానికి ప్రయత్నం చేస్తున్నాను. దానికంటే ముందు రేపు పొద్దున మీరు ఎవరు మాట్లాడినా మేము ఎవరు మాట్లాడుతున్నా..... ఈ మాట్లాడే దాంట్లో వాస్తవాలు వుంటే వాటిని స్వీకరించ లేకపోతే దాన్ని తెలియచేయటం ఆ తరువాత ఒకవేళ తప్పయితే తప్పని చెప్పి చెయ్యిత్తి ఈ చర్చల సారాంశం ప్రజల మధ్యకు పోయి ఎవరు రైతు ఎవరు రైతు కాదు అని ప్రజలు గమనించి రేపు జడ్జిమెంట్ ఈయడానికి అవకాశం ఇవ్వాలి. కానీ ఒకరిపై ఒకరం మనం పరుష పదజాలాలను ఉపయోగించడం గానీ, లేక మీ వైపు గట్టిగా చూసినా అది రూల్స్‌కు విరుద్ధమే అవుతుంది. ఒకవేళ స్పీకర్ వైపు కోపంగా చేయి చూపినా అది వీళ్ల అవసరం కోసం అని భావించకపోతే అప్పుడు కూడా మీరు చర్య తీసుకోవచ్చును. అలాంటి పరిస్థితుల్లో ఈ రూల్స్ అనేవి ప్రతి ఒక్కరికీ వర్తిస్తాయి. కేవలం ప్రభుత్వ పక్షానికే కాదు, ప్రతిపక్షాలకే కాదు మెజార్టీ పక్షానికి ఏమి కాదు అనేటువంటి ధోరణిలో వ్యవహరించడం తగదనేటువంటి విషయాన్ని నేను మీ ద్వారా సభకు గుర్తు చేస్తున్నాను. అలాగే నేను మొదలు పెట్టే ముందు రెండు మూడు మాటలు మా విషయాలు, గత విషయాలు గురించి చెప్పుకుంటే అవి అవసరమే లేదు. కాని, నిజంగా చర్వితచరణము కూడా అవుతుంది. ఇన్ని సంవత్సరాలు పరిపాలన సాగించినారు, ఇంకా ఆ విషయాలేవో చెప్పుకుంటున్నారు, ఇంకా మా తాతలు.... నేతులు...... మా మూతులు, అనే విషయం మీకు అనిపించవచ్చు. కనీసం గుర్తు చేయడానికి మీరు గాని ఇతర పక్షాలు గాని ఈ కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదు కాంగ్రెస్ పార్టీ మొత్తం ఈ మాటలన్నింటిని నేను ఉపయోగించవలసిన అవసరం లేదు అధ్యక్షా. ఈ కాంగ్రెస్ పార్టీ మూలానే ఈ పరిస్థితులు అన్నీ వచ్చాయి. మన ఈటల రాజేందర్ గారు ఈ బడ్జెట్‌లో అప్పుడప్పుడూ చెబుతూ వుంటారు.

మూడు నాలుగు విషయాలు, అటు కేంద్రంలో వున్న కాంగ్రెస్ పార్టీ గానీ, రాష్ట్రంలో వున్న కాంగ్రెస్ పార్టీ గానీ చేసిన కొన్ని విషయాలైనా మీకు చెప్పి, కొంతకాలం మేము పరిపాలన సాగించిన తరువాత, ఎక్కువ కాలం కూడా సాగించిన తరువాత, ప్రజలు ఇంకా ఆశించిన్ని పథకాలు, అభివృద్ధిని అందించలేకపోయామని, లేక ఇంకొక పార్టీ వస్తే,

TRS పార్టీ వస్తే ఇంకా అభివృద్ధి రెండు మూడు అంచెలు జరుగుతుందని అంటే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ ఏదేదో చేసిందని వాటి యొక్క పరిణామాల ఫలితమే మీరు అక్కడ కూర్చున్నది అధక్ష. అందుకని మేము జరిగినటువంటి పరిస్థితుల్ని చెబుతూనే ప్రజలు ఏమి ఆశించారో దీని నుంచి గుణపాఠం నేర్చుకోవాలి. అందులో వున్న మా అనుభవాన్ని మీకు అందిస్తూ వారు ఆశించి మిమ్మల్ని విశ్వసించడానికి కావాల్సింది మీరు పూర్తి చేయాలి. ఆ భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందనే విషయానికి వస్తే చర్వితచరణంగా గత సభలోనే నేను చాలా విషయాలు చెప్పాను. మచ్చుకు మూడు నాలుగు విషయాలు మాత్రమే మీకు అందిస్తాను. అందులో కొంత కంపారిజన్ కూడా ఉంటుంది.

పదేపదే కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదు అనే విషయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అధ్యక్షా. ఇంకా మీరు చేస్తా అన్న అభ్యంతరం లేదు. లేదా ఏదైనా తప్పు చేసినా దానిని మీరు నిలదీసినా అభ్యంతరం లేదు. కాని గత ప్రభుత్వం ఏమీ చేయలేదు అనేటువంటి అంశాన్ని పదేపదే మాట్లాడ్డంలో అది కేవలం పరస్పరం వాదోపవాదోపాలకు దారి తీస్తుంది తప్ప ఏమి ఉపయోగం లేదు. ఇవాళ మెదక్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని 12 నియోజక వర్గాలకు గోదావరి నీళ్లు మీరు మెయిన్ పైప్ లైన్ నుంచి పైప్‌లైన్స్ వేసి నీళ్లు తీసుకుపోయి ఇస్తున్నారు. అక్కడి నుంచి తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా అధ్యక్షా? మెయిన్ పైప్ లైన్ నుంచి నీళ్లు రాకపోతే గజ్వేల్‌కు నీళ్లు ఎలా వెళ్తాయి. గోదావరి నది నుండి నీరు ఇచ్చే పనులు 2008లో మొదలు పెడితే, నిన్నటివరకు 85 శాతం పని పూర్తి చేసినటువంటిది ఆ ప్రభుత్వ హయాంలోనే. పరిణామక్రమంలో వచ్చినటువంటి ప్రభుత్వాలు ఇంకా వేగంగా చేసి, ప్రజలకు అందించే విషయంలో, పాలసీలు మార్చుకునే విషయంలో అభ్యంతరం లేదు. ఒక్కోసారి మా పాలసీ మూలాన కొంత నష్టం జరగవచ్చు. ఏదో అనుకొని మేము ఇండస్ట్రియల్ పాలసీ ప్రయత్నం చేశాము. కానీ అంతకంటే ఇంకా వేగవంతంగా పోవాలని మీరు పాలసీ మార్చారు. అభినందిస్తున్నాం, ఆ విధంగా మేము ఆహ్వానిస్తున్నాం, స్వాగతిస్తున్నాం.

**12.40 మ.** అందుకు తగ్గట్టుగా అభివృద్ధి జరిగితే సంతోషిస్తాము. కాని మీరు ఏమి చేశారు, మీ పాలసీ చాలా తప్పుడుది అంటే ఎలా? పరిశ్రమలు ఎక్కువ రాకుంటే ఇదీ తప్పుడుదేనా? ఈ సంవత్సరం వర్షాలు కురవక పోతే మీ తప్పా, మా తప్పా? ఈ విషయాలను ఒకసారి నెమరువేసుకోవలసిన అవసరం ఉంది. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందింది, లేనిది అనే దానికి కొంత నిర్ధారణ ఉంటుంది. సమైక్య పాలనలో ఉన్నా మేము ఈ ప్రాంత అభివృద్ధికోసం, అవసరాల కోసం ప్రభుత్వంలో ఉండి బయట ఉండి పోరాడి సాధించాము. కొన్ని మిగిలిపోవచ్చు. చాలా విషయాలలో అందుకు కొన్ని ఉదాహరణలు ఇవ్వగలను. శ్రీశైలం ఎడమ కాలువను సాధించడానికి ప్రభుత్వంలో ఉండి పోరాడిన విషయం , ప్రభుత్వంలో లేక ఇంకోటి చేసిన విషయాలు మీకు గుర్తు చేస్తున్నాను. ఏది ఏమైనా ఈ అభివృద్ధికి సూచిక తలసరి ఆదాయం, ద్రవ్య నిర్వహణ, పేదరిక నిర్మూలన. జిఎస్‌డిపి గ్రోత్‌రేటు ఈ మూడు విషయాల మీద ఆధారపడి ఉంది. దానికి మనం కొంత వివరణ ఇచ్చుకుంటాము. అదే వివరణ మీ బడ్జెట్ ప్రసంగంలో, గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ఒకటి, రెండు చోట్ల చేశారు. నేను ఎక్కువ వివరణాత్మకంగా పోను. వాటికి సంబంధించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాను.

ఈరోజు గత పదేళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నటువంటి సమయంలో జిఎస్‌డిపి గ్రోత్ రేటు నేషనల్ ఏవరేజ్‌రేటు కంటే ఎక్కువ ఉన్నది. పదేళ్ల కాలంలో నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువ ఉండడం జరిగింది. ఆ పదేళ్లలో గుజరాత్‌కంటే ఎక్కువ ఉన్నది. ఆ పదేళ్లలో గుజరాత్ రాష్ట్రం సాధించింది 2004 నుండి 2013-14వరకు 9.76 గ్రోత్ రేటు అయితే తెలంగాణ ప్రాంత జిఎస్‌డిపి10.16 శాతం . ఇది సెపరేట్‌గా లెక్కకట్టాము. ఈ రోజు నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువ ఉన్నది. గుజరాత్ రాష్ట్రంతో పోలిస్తే కూడా ఎక్కువ ఉందనే విషయం ఇక్కడ తెలుస్తుంది. అంటే మేము తక్కువ సాధించినట్లా? పర్‌క్యాపిటా ఇన్‌కమ్ 2004కు ముందు రూ. 23,448 ఉంటే, 2013-14 నాటికి రూ.1,14,669 పెరిగింది. అంటే రూ. 91000 పర్‌క్యాపిటా ఆదాయం పెరిగిన విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. ఇది కూడా భారతదేశ సగటు ఆదాయం కంటే ఎక్కువ. పేదరిక నిర్మూలన 2004కు ముందు 24.6 శాతం పేదరికం ఉన్నది. అది 2014 నాటికి 20 శాతానికి తగ్గిందనే విషయం అర్థం చేసుకోవాలి. ఆర్థిక నిర్వహణ మూలంగా 50 శాతం ఆస్తి ఉంటే వంద శాతం అప్పులున్నాయి. కాని మేము 2013-14లో రాష్ట్రాన్ని మీకు అప్పచెప్పడానికి 101 శాతం ఆస్తులుంటే, 100 శాతం అప్పులున్నాయి. అప్పులకంటే ఆస్తులు క్రియేట్ చేయబడ్డాయి. అదే విధంగా మొత్తంగా పారిశ్రామికంగా కాని ఇంకోటి కాని మీరు అభివృద్ధి చెందిందనే విషయాన్ని గుర్తు పెట్టుకుంటే , 1956-57లో సుమారు మన తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్‌గ్రెయిన్స్ కేవలం 14.54 లక్షల టన్నులు మాత్రమే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మన వంతు 29 శాతం మాత్రమే. కాని అదే విడిపోయే నాటికి అంటే 2013-14వ సంవత్సరం నాటికి మొత్తం ఉమ్మడి రాష్ట్రంలో 217 లక్షల టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ అయితే 106 లక్షల టన్నులు ఈ తెలంగాణ రాష్ట్రానికి

చెందినవి. అంటే పదమూడు జిల్లాలతో సమానంగా ఇటు పది జిల్లాలు సాధించిన అభివృద్ధి తక్కువదా? అంటే ఫుడ్ గ్రెయిన్స్‌కు సంబంధించి సెల్ఫ్ సఫిషియంట్‌గా ఉన్నాము. ఈ రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరిగిందంటే దీనికి కారణం పారిశ్రామికంగా వ్యవసాయికంగా, సేవా రంగాలలో ఇతర రంగాలలో అన్ని రంగాలలో ఇంత అభివృద్ధి సాధించిందంటే, మేము సాగించిన పరిపాలనలో లోటు ఉన్నట్టా? మేము సాగించిన పరిపాలనలో కొన్ని తప్పొప్పులు ఉండవచ్చు, పరిణామ క్రమంలో ఇటువంటి జరగడం సహజం. కాని ఇది పారిశ్రామిక రంగం విషయానికి వస్తే ఈ రాష్ట్రంలో పవర్ సంగతి గురించి మీరందరూ చెబుతూ ఉన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 2500 మెగావాట్సు ఉత్పత్తి ఉంటే ఇప్పుడు 3 లక్షల85వేల మెగావాట్లు ఉత్పత్తి దేశంలో ఉంది. అంటే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి కరంటు అవసరాలు తీర్చడానికి కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఏమి చేయలేదని అంటే సబబా? మీరు ఒకసారి ఆలోచించండి.

ఒక్కోసారి కష్టాలు వస్తాయి, భారత ప్రభుత్వం 2009లో యుపిఏ హయాంలో కోల్ బేస్డ్ పవర్ ప్రాజెక్టు 75వేలు మెగావాట్ల ఉత్పత్తి ఉంది. 2015-16 నాటికి 1.75 లక్షల మెగావాట్సు ఉత్పత్తి అయింది. అంటే 2013-14, 2014-15, 2015-16లోనే 45వేలు యాడ్ అయింది. ఈ రెండు సంవత్సరాలలో యాడ్ అయితే దీనికి మోడీ ఒక్కడే కారకుడా? బిజెపి ప్రభుత్వమే కారణమా? ఏ ప్రాజెక్టు కట్టాలన్నా నాలుగైదు సంవత్సరాలు సమయం పడుతుంది. అది మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ, పూర్తి చేసే నాటికి మోడీగారు అధికారంలో ఉన్నారు కాబట్టి వీరిదే మొత్తం క్రెడిట్ అనుకుంటే మనం చేసేదేమి లేదు. అదే విధంగా ఒకసారి ఆలోచిస్తే 2013-14లో కరంట్ కట్ అనేది చాలా రాష్ట్రాలలో ఉంది. మా దురదృష్టం కొద్దీ ఆ రెండు సంవత్సరాలు మేము ఒక పక్కన ఉద్యమం, ఇంకొక పక్కన తెలంగాణ ఆకాంక్ష మొదలైన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. మహారాష్ట్రలో 12 గంటల పవర్ కట్ ఉన్నది.

**12.50 మ.** అధ్యక్షా, తమిళనాడులో 16 గంటలు, మధ్య ప్రదేశ్‌లో 12 గంటలు పవర్‌కట్ ఉంది. పవర్ కట్ మన రాష్ట్రానికే కాదు, మిగిలిన రాష్ట్రాలలో కూడా ఉందని ఆనాడు చాలా మంది చెప్పిన విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. పారిశ్రామిక రంగానికి సంబంధించి ఈ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందించిన కానుకలు ఏంటో మీకు తెలుసు. హైదరాబాద్ నగరం పారిశ్రామికంగా అభివృద్ధి కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని మనవిచేస్తున్నాను. అది కాంగ్రెస్ పార్టీ చలువే. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ కాంగ్రెస్ పార్టీ బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్, హెచ్ఎంటీ, సీసీఎంబి, ఐఐసిటి, ఎన్‌జీఆర్ఐ, బీఈఎల్, బీడీఎల్, ఐడీపిఎల్, ఈసీఐఎల్, బీడీఎల్, మిథాని, ఎన్ఎఫ్‌సిహెచ్ఎస్‌సి, ఎన్ఎండీసీ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, డీఎంఆర్ఎల్, డీఎల్ఆర్ఎల్, డీఆర్‌డీఓ, వంటి ఇంకా ఎన్నో సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల తీసుకురావడం వల్ల హైదరాబాద్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన విషయం వాస్తవం కాదా? ఎన్నో యాన్సిలరీ ఫ్యాక్టరీలు వచ్చి సుమారు ఎనిమిది లక్షల ఉద్యోగులు ఇక్కడ ఉంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఐటి ఉత్పత్తులను భారతదేశానికి అందించి మొదటి స్థానంలో నిలిచిందని గర్వంగా చెబుతున్నారు. దానికి కాంగ్రెస్ పార్టీ కారణం కాదా అనే విషయమై ఆత్మవిమర్శ చేసుకోవాలి.

(ఈ సందర్భంగా శ్రీ నాయిని నర్సింహారెడ్డిచే అంతరాయం)

ఓసీటిఎల్ సంస్థ మూతపడడానికి కారణం ఎవరు? ఇప్పుడు మీరు మాట్లాడుతున్నారు. కాబట్టి పరస్పర ఆరోపణలు వద్దని నేను ముందే చెప్పాను. ప్రజలు మిమ్మల్ని విశ్వసించారు, గౌరవించారు, మేము అభిమానించాము. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి మీకు అప్పగించాము. దానిని బంగారు తెలంగాణగా మార్చాలని మీరు అనుకుంటున్నారు, అందుకు మా సహకారం తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వంలో ఉన్నాము కదా అని ఏది పడితే అది మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్‌కు వస్తున్నాను. గత ప్రభుత్వాల చొరవ వల్ల ఈ రాష్ట్రం చాలా వరకూ అభివృద్ధిని సాధించింది. ఈరోజు ఐటీకి సంబంధించి కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రోత్ వచ్చింది. ఆ విధంగా గ్రోత్‌ను మీకు అందించాము. ఆ గ్రోత్‌ను ఇంకా పెంచండి అందుకు సహకరిస్తామని చెబుతున్నాను. అదే విధంగా జీఎస్‌డీపి గురించి చెప్పారు. తలసరి ఆదాయం 2014-15లో 12.7 శాతం పెరిగి లక్షా ఇరవై తొమ్మిది వేల రూపాయలు అయ్యింది, 2015-16లో 17 శాతం పెరిగి లక్షా నలభై మూడు వేల రూపాయలు అయ్యిందని చెప్పారు. జీఎస్‌డీపి గ్రోత్‌ను బట్టి మీరు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 2012-13 లో, 2013-14 లో కూడా అధికారంలో ఉంది. అప్పుడు గ్రోత్ రేట్ 11.7 శాతం, 13.9 శాతం ఉంది. మీ హయాం కంటే మా హయాంలోనే ఎక్కువ పెరిగింది. మేము అభివృద్ధి చేయలేదని మీరు ఎలా అనుకుంటున్నారో ఒకసారి ఆలోచన చెయ్యండి. జీఎస్‌డీపికి సంబంధించి మీరిచ్చిన బుక్‌లో అవుట్‌లుక్‌లో ఒకసారి చూడండి. మీరిచ్చిన బుక్‌ను చూసి నేను కోట్ చేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ హయాంలో జీఎస్‌డీపి గ్రోత్ రేట్ 2012-13 లో రూ.1084, 2013-14 లో రూ.1286 ఉంది. గడచిన రెండు సంవత్సరాలలో అభివృద్ధిని చూస్తే, మేము సాధించిన అభివృద్ధి కంటే మీరు చేసిన అభివృద్ధి ఎక్కువ లేదని మనవి చేస్తున్నాను. జీఎస్‌డీపి గ్రోత్ రేట్ 2015-16లో 11.7 శాతం ఉందని అన్నారు, మేము 2012-13లో 11.7 శాతం అని చెప్పాము. రెండూ సమానం అయ్యాయి.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడ లేరు, వారికి మా మాటలను వినిపించండి. నేను మాట్లాడే పద్ధతి కొంతమందికి అర్థం కావడం లేదు. మా వాళ్లు కొంతమంది నేను ఆవేశంతో, దూకుడుగా మాట్లాడడం లేదని అనుకుంటున్నారు. అందుకు వారి విమర్శను ఎదుర్కోవాలి. బడ్జెట్‌లో ఉన్న అంశాలు, మీరు చేసిన తప్పిదాలు, మీకున్న అనాలోచిత విషయాలు ప్రభుత్వానికి చెబితే అదొక బాధ. రెండు బాధలను నేను భరించవలసిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ వాస్తవాలను అర్థం చేసుకొని, ప్రభుత్వం తప్పులను సరిచేసుకోవాలని, ప్రజలకు సరైన ఫలితాలు అందించాలని ప్రతిపక్ష పాత్రను పోషించాలని నా ఉద్దేశ్యం. అదే విధంగా మా మిత్రులకు, బయట అభిమానులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పరుష పదాలను ఉపయోగించడం, అహంకారంగా మాట్లాడడం, ఇతరులను కించపరచడం, అవమానపరచడం, అందరి కంటే నేను గొప్ప అని చెప్పుకోవడం, ఆ విధంగా హావభావాలు ప్రదర్శించడం ఎవరికీ సరైనది కాదని మీరు భావించి, నన్ను దీవించండని మనవి చేస్తున్నాను. నేను చెప్పే ఈ వాస్తవాలను కఠోర సత్యాలుగా గుర్తించాలి. ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నందున తగు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉందని మీరు అర్థం చేసుకోవాలని లేదంటే కాలానుగుణంగా మీరు, మేము అందరం పాఠాలు నేర్చుకోవలసి వస్తుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఆర్థికమంత్రి గారున్నారు, ఆయన వెళ్లి ముఖ్యమంత్రి గారికి చెబుతారు. చేసేది ఏమి లేదు కాబట్టి వినకపోయినా పరవాలేదు అనుకుంటున్నారేమో? అధ్యక్షా, మీరు ప్రత్యక్ష సాక్షి. నేను గత రెండు బడ్జెట్‌లపై మాట్లాడిన ప్రసంగం రికార్డ్స్‌లో ఉంది. అది ఒకసారి గమనించాలి. వాస్తవానికి వెంట్రుక మందం దూరంలో కూడా ఈ బడ్జెట్ లేదు. ఇది వాస్తవమా కాదా? నేను మొన్న బడ్జెట్‌లో చెప్పాను.

1.00 మ. మొదటిసారిగా మీరు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు అలాగే రెండవసారి ప్రవేశపెట్టినప్పుడు అవగాహనతో పెట్టమని నేను చెప్పాను. అయినా రెండవసారి కూడా రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు కనీస అవగాహనతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు. గత బడ్జెట్ సమావేశంలో బడ్జెట్ మీద ప్రసంగిస్తూ కనీసం మూడవసారైనా బడ్జెట్‌ను పూర్తి అవగాహనతో ప్రవేశపెట్టమని చెప్పాను. కావాలంటే రికార్డులను పరిశీలించండి. ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించి చాలా క్లుప్తంగా తెలియజేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. నేను చేప్పే ప్రసంగం కనీసం మూడు, నాలుగు గంటల సమయం పడుతుంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారితో సహా శాసనసభ్యులందరూ వింటే బాగుంటుంది. చాలా వివరంగా ఈ రాష్ట్ర సమస్యల గురించి మాట్లాడుకోవాలని ఉన్నప్పటికీ సగం తృప్తితోనే నేను నా ప్రసంగాన్ని కొనసాగిస్తున్నాను. ఈటెల రాజేందర్ గారు రూ.48వేల కోట్ల ప్రణాళికా వ్యయాన్ని పెట్టినప్పటికీ రూ.24వేల కోట్లకంటే ఎక్కువ కాదని నేను గతంలో చెప్పాను కావాలంటే రికార్డు పరిశీలించండి. అదే నిజమైంది.

అసలు బడ్జెట్ అంటేనే గందరగోళమంటే ఈటెల రాజేందర్ గారు మరింత గందంగోళం సృష్టించారు. ఈ బడ్జెట్ ఆశల పల్లకిలో ఊరేగుతున్నట్లుగా ఉన్నది. అంకెలతో ఆటలాడుకుంటున్నారు. మాటలతో గారడీ చేస్తున్నారు. మమ్మల్ని మైమరపించాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను భ్రమింపజేయడానికి నిరంతరంగా కృషి చేస్తున్నారు. కానీ ఇది సాగదు, సాగదు. ఈ ప్రభుత్వానికి గుణపాఠం అవుతుందని తెలియజేస్తున్నాను.

గతంలో నేను మిషన్ కాకతీయకు సంబంధించి కూడా చెప్పాను. హరీశ్‌రావు గారికి గుర్తున్నదో లేదో తెలియదు కానీ మిషన్ కాకతీయకు సంబంధించి 2014-15 సంవత్సరానికి రూ.600 వేల కోట్లకు మించి ఖర్చుచేయలేరని చెప్పాను. సరిగ్గా అదే రూ.600వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. కావాలంటే రికార్డులు పరిశీలించుకోండి. పారదర్శకమైన ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్న నేను పారదర్శకంగా ఉండటానికే తగిన ప్రయత్నం చేస్తున్నాను. ఎక్కడైనా నేను తప్పు మాట్లాడితే నన్ను కరెక్ట్ చేస్తే వెంటనే సరిచేసుకుంటాను. ఒకవేళ మీరు మీ తప్పులను సరిచేసుకుంటానంటే సంతోషిస్తాను. ఈసారి బడ్జెట్‌లో 51 శాతం ప్రణాళికా వ్యయాన్ని పెంచి ప్రభుత్వం తన అత్యుత్సాహాన్ని ప్రదర్శించింది. దీనికి నేను జాలి పడాలా, అభినందించాలా, అభిశించాలా! ఏం చేయాలని ఆవేదన చెందుతున్నాను. వాస్తవాలను గమనిస్తే మీ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టి కేవలం రూ.61 వేల 473 మాత్రమే పది మాసాలకు సాధించారు. అది సంవత్సరం మొత్తానికి లెక్కవేస్తే సుమారు రూ.74 వేల కోట్లు

అవుతుంది. నేను ఏ.జి ఆఫీసునుంచి ఆరేడు మాసాలకు సంబంధించి నెలసరి కాగితాలు తెప్పించి రేయింబవళ్లు కసరత్తుచేసి 2014-15 సంవత్సరానికి ఒక అంచనా వ్యయానికి సంబంధించి ఫిగర్ చెప్పడం జరిగింది.

2015-16 బడ్జెట్‌లో కూడా తిరిగి ప్రభుత్వానికి అదే విషయాన్ని చెప్పాను. బడ్జెట్‌లో ప్రధానంగా ట్యాక్స్ రెవెన్యూ, నాన్‌ట్యాక్స్ రెవెన్యూ, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్, స్టేట్ షేర్స్ ఇన్ సెంట్రల్ ట్యాక్సెస్, బారోయింగ్స్ మొదలైనవి అతి ముఖ్యమైన ఆదాయ వనరులు. వీటి గురించి ఈటెల రాజేందర్ గారికి కొంతవరకు తెలుసు. ఎందుకంటే ఈ అంకెల గురించి వారుఆర్థిక శాఖ మంత్రిగా కసరత్తు చేస్తున్నారు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా నేను కూడా కసరత్తు చేస్తున్నాను కాబట్టి మా ఇద్దరికి బడ్జెట్‌కు సంబంధించి ఎక్కువ అవగాహన ఉంటుంది. మొదటిసారి మీ ప్రభుత్వం ఆవేశంతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సగం అంగీకరించారు. మొదటిసారి లక్షా పదిహేను వేల కోట్ల బడ్జెను ప్రవేశపెడితే ఇంత బడ్జెట్‌ను ఖర్చు చేయడం సాధ్యం కాదని నేను అప్పుడే చెబితే ప్రభుత్వం సవరించుకొని పదిహేను వేల కోట్లు తగ్గించుకొని కేవలం లక్ష కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ లక్షకోట్లను పూర్తిగా ఈ సంవత్సరం చివరిలోపల ఖర్చు చేస్తామని చెబుతున్నారు. 2015-16కు సంబంధించి లక్ష కోట్ల బడ్జెట్‌లో ఇంకా పదిహేను రోజుల సమయం మాత్రమే ఉన్నది. ఇప్పటివరకు ఖర్చుచేసిన వివరాలు నాకు పంపిస్తే పూర్తి వివరాలపై నాకు అవగాహన వస్తుంది. నేను రాజేందర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేలోపు ఇప్పటివరకు కేటాయించిన నిధులలో ఎక్స్‌పెండీచర్ ఎంత పెట్టారనే సమాచారాన్ని మాకు అందించమని కోరుతున్నాను. నాకున్న సమాచారం ప్రకారం ఇప్పటివరకు రూ.70వేల కోట్ల నుంచి రూ.80వేల కోట్లలోపే ఖర్చయింది. నేను చెప్పింది వాస్తవమా కాదా అని నిరూపించడానికి ఆర్థిక శాఖ మంత్రిగారు సభకు వివరాలను అందజేస్తే సత్యాసత్యాలు తెలుస్తాయి. ఇంకా మిగిలిన పదిహేను రోజులలో మహా అయితే అయిదారు వేల కోట్లు ఖర్చు చేయగల్గుతారు. అయితే ఈ సంవత్సరం మీరు వ్యయం చేయబోయేది ఎట్టిపరిస్థితులలో రూ.83వేల కోట్ల నుంచి రూ.84వేల కోట్లు మాత్రమే అని అర్థమవుతున్నది. అంటే రూ.1లక్షా 15 వేల కోట్లలో రూ.30వేల కోట్లు రావు. ఈ విషయం కూడా గత రికార్డులను పరిశీలిస్తే తెలుస్తుంది. నేను ఆరోజు ప్రభుత్వం చెప్పిన అంచనాల ప్రకారం భూములను అమ్మితే రూ.13వేల కోట్లు వస్తాయని లెక్క వేశారు. కానీ నేను రూ.3వేల కోట్లకు మించి ప్రభుత్వానికి భూములు అమ్మడం వల్ల రావని చెప్పాను. చివరికి నేను చెప్పిన విషయం నిజమైంది. అలాగే 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లక్షా 15వేల కోట్ల బడ్జెట్‌లో రూ.30వేల కోట్లు ఖర్చు సాధ్యం కాదని నేను తెలిపిన విషయం నిజమైందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

1.10 మ. ఇంత కఠోరమైన సత్యం. ప్రణాళిక అని మాట్లాడుతున్నారు. దాంట్లో మీ ప్రణాళిక ఎంత ఉంది. 2014-15 లో మీ ప్రణాళిక శాతం 38. ఇప్పుడు ఈ ప్రకారం ప్రణాళికేతర వ్యయం 58,000 కోట్లుగా ఉన్నదని మీరే చూపించారు. రూ. 84,000కోట్లల్లో ఈ రూ. 58,000వేల కోట్లను తీసేసినట్లైతే మిగిలేది కేవలం ఈ రూ.26000 కోట్లు మాత్రమే. మీ ప్రణాళిక మొత్తం కూడా రూ.26,000 కోట్లు మాత్రమే. అనగా ఇది 31 శాతం. అంతకు ముందు 38శాతం, ఇప్పుడు 31 శాతం, రేపు 2016-17 సంవత్సరానికి 37 శాతం కన్నా అధికంగా ఉండదని చెబుతున్నాను. 31-35 శాతానికి ఇక్కడ నిరూపణ అవుతుంటే, 55శాతానికి పెట్టామనడం హాస్యాస్పదమా కాదా, ఇది మమ్ముల్ని భ్రమింపచేయడానికా, అంకెలను చూపించడానికి, ఆలోచన లేకుండా చేయడానికా, ఎవరికి అర్థం కాకుండా ఉండటానికా, ఇంత నమ్మించి ప్రయత్నం చేయాలనే దాంట్లో ఉపయోగం ఏమి ఉన్నది. దాంట్లో ఎటువంటి ఉపయోగం లేదు. వాస్తవాల మీద అభివృద్ధి ఉన్నట్లైతే, ఉన్నదాంట్లో ఎలా చేద్దామనే దాంట్లో అభ్యంతరం లేదు. ఇదీ పరిస్థితి అధ్యక్షా. దేనిలో ఎంతమొత్తం అనే విషయంలో కరెక్టు వివరాలను మీకందిస్తాను. మొన్న పంచాయతీ రాజ్ మంత్రి గారు, ఇంకెవరో మాట్లాడినట్లున్నది. ఈటల రాజేందర్ గారు కూడా సమైక్య పాలనలో ప్రణాళిక వ్యయంలో 10,000కోట్లు కూడా ఖర్చుపెట్టనట్లుగా, తీసేసినట్లుగా మాట్లాడారు. ఆవిధంగా మాట్లాడిన దానికి మీ దగ్గర లెక్కలున్నట్లైతే చూపించండి. ఏ ఒక్క సంవత్సరం కూడా రూ. 38,500కోట్ల కన్నా అధికంగా ఖర్చు పెట్టలేదని ఇంకోమాట పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి గారు కూడా మాట్లాడారు. ప్లానింగ్‌లో పెట్టిన డబ్బులో తెలంగాణకు రూ.38,500కోట్లు ఖర్చు పెట్టలేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారన్నారు. 10,000 కోట్లు కూడా లేదని వారన్నారు. మీ 2011, 2012, 2013 పుస్తకాలను తీసి మొత్తంగా తీసుకొచ్చి ఈ సభ ముందు పెట్టండి. తల వంచి ఇంటికెళ్లిపోత. వాస్తవం. ఈ వాస్తవాలు చెప్పకుండా గుడ్డకాల్చి మీదేసే ప్రయత్నం మంచిది కాదు. అయినా మీకొక ఉదాహరణను చెబుతున్నాను. 2013-14లో రూ. 42000 కోట్ల ఎక్స్‌పెండిచర్‌ని పెట్టాము. అందులో 42శాతం వాట మనదంటే సుమారు 18,000కోట్లు. లేదూ, కెటిఆర్ గారు చెప్పినట్లుగా రూ.38,500

కోట్లుగానే అనుకున్నట్లైతే అది సుమారుగా రూ.16,500 కోట్లు. ఆర్థికమంత్రి గారు ఇది రూ.10,500కోట్ల కన్నా అధికంగా లేదా? ఎన్నడూ కూడా పెట్టలేదన్నారు. ఆ విధంగా అన్నదానిని చూపించండి. మీ లెక్కలోంచి నుండి చూపించండి. ఇంత తీసేసినట్లుగా మాట్లాడడం సబబా? తరువాత బడ్జెట్ ఏవిధంగా ఉంటుందంటే ఈ 2016-17 బడ్జెట్‌లో కూడా పద్దుకు పద్దు చెబుతాను. వాటిని రికార్డుల్లో ఉంచుకోండి. మీ ట్యాక్స్ రెవిన్యూ యొక్క గత రెండు సంవత్సరాల ట్రెండు కానీ, గత ఏడెనిమిది సంవత్సరాల అనుభవం కానీ, అనేక రాష్ట్రాల యొక్క ఆలోచనను కానీ, మిమ్మల్ని అనాలి అనడం లేదు. నిన్ననే విద్యావేత్తలు, స్వచ్ఛంధ సంస్థ ద్వారా బడ్జెట్‌ను రిసెర్చ్ చేసే ఒక సంస్థవారు నాదగ్గరకు వచ్చారు. వారు మీరు ప్రతి పక్షనాయకులు కదా, మీ తెలంగాణ బడ్జెట్‌ని చూశారా? ఈవిధంగా బడ్జెట్ ఉన్నట్లైతే రేపు రాష్ట్రం ఏమి కావాలి? ఈప్రజల మీద భారం ఏమి కావాలి? అని అడిగారు. ఈ సందర్భంలో మీరు చెప్పడానికి మీ డ్యూటి ఏమిటని అడిగితే ప్రతిపక్షాన్ని అలర్ట్ చేయడానికే చెబుతున్నామన్నారు. మీరు ప్రభుత్వాన్ని అలర్ట్ చేయరా అని అడ్గా, ప్రభుత్వానికి కూడా ఇది సరైనది కాదని చెబుతామన్నారు. ఆర్థిక శాఖ మంత్రి రాజేందర్ గారి దగ్గరకు వెళ్లి కలువమని చెప్పాను. ఏడెనిమిది రాష్ట్రాల బడ్జెట్‌ని చూసినప్పటికి కూడా ఇంతటి ఊహాకల్పిత బడ్జెట్‌ని చూడలేదని అన్నారు. ఆ విషయాన్ని నేను నా లెక్కలను చూపి వారితో చర్చిస్తే, మాకంటే మీరు ఎక్కువ రిసెర్చ్ చేశారని, మా స్వచ్ఛంద సంస్థలో జాయిన్ అవుతారా సార్ అని అడిగారు. ఇక్కడినుంచి పోయిన తరువాత అక్కడికి వస్తానని అన్నాను.

(ఈ దశలో సభలో నవ్వులు)

అధ్యక్షా, మీరు 2016-2017 సంవత్సరానికి మీరు పెట్టిన లక్ష ముప్పది వేల కోట్ల బడ్జెట్ గురించి ఒకసారి ఆలోచించండి. మీరు పెట్టిన ఒక లక్ష పదిహేనువేల బడ్జెట్‌ను లక్ష కోట్లకు తగ్గించుకున్నారు. లక్షకోట్లకు ఒకసారి ముప్పై శాతం అనగా, లక్షా పదిహేను మీదనే అప్పుడు పెట్టుకున్నారు. లక్ష కోట్లపై 15శాతం వేసుకుని లక్షపదిహేను వేల కోట్లు పెట్టుకోవాలి. కానీ, దీనిలో ఏమైనా అర్థం ఉన్నదా, దీనికేమైనా ఆలోచన ఉన్నదా. ఈ లక్షా, ముప్పది వేల కోట్లలో రాబడి ఎంత ఉంటుందంటే కేవలం రూ.97వేల కోట్లు నుండి లక్ష కోట్ల రూపాయలు మించదు. దీనిని మీ రికార్డుల్లో వ్రాసుకోండి. ఇంతకన్నా రూపాయి ఎక్కువైనా నేను ఇక్కడికి మరల రాను. మీ ప్రణాళిక ఎంత అనగా రూ.67వేల కోట్లు ప్రణాళిక, ప్రణాళికేతర రూ.63వేల కోట్లు. అంటే రూ.63వేల కోట్లకు అధికంగా రూ. 1,000 కోట్ల నుంచి 2,000 కోట్లు అధికంగా అవుతాయి. కాని మిగలవు. అనగా రూ. 97 నుంచి లక్షకోట్లకు మించి రాబడి రాదు. అనగా రూ. 34-37వేల కోట్లు మాత్రమే మీ ప్రణాళికకు ఉన్నాయి. ఈ ప్రణాళిక అంటే ఇరిగేషన్, ఫ్లడ్ కంట్రోల్, ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, రూరల్ డెవలప్‌మెంట్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, ట్రాన్స్‌పోర్ట్, మెడికల్, అర్బన్ డెవలప్‌మెంట్, స్పెషల్‌డెవలప్‌మెంట్, ఇవన్నీ మీ ప్లాన్. ఈ ప్లాన్‌లోనే రూ.25వేల కోట్లు ఇరిగేషన్‌కి వెళితే మిగిలేది రూ.10000 కోట్ల నుంచి 12వేల కోట్లు మాత్రమే. ఈ రూ.12000 కోట్లు మొత్తం ఈ సబ్జెక్టులో పెట్టారు. ఇది నీలొవుతుందా, జరుగుతుందా, పోనీ రూ.25,000 కోట్లు అక్కడ పెట్టకుంటే మరి ఇక్కడికైనా మార్చాలి. ఇటునుంచి అటైనా, అటునుంచి ఇటైనా మార్చాలి. అందుచేత ఈ బడ్జెట్‌ను చూసినప్పుడు కాస్త యోచించిపెట్టక పోతే చాలా ఇబ్బందికరం అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఏ రాష్ట్ర ప్రభుత్వాలు 35-40 శాతానికి మించి, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి రాష్ట్రమైన, ఏ రాష్ట్రం కానీ ఎక్కడో ఒకచోట ఒకసారిగా అటుఇటుగా కానీ, 35-40 శాతానికి మించిన ప్రణాళిక వ్యయం లేనే లేదు. లేదు.

**1.20 మ.** మీరు గణాంక పుస్తకాలన్నీ తెప్పించి చూసుకున్నా 35-40శాతానికి మించి ప్రణాళికవ్యయం మొత్తం భారత దేశంలోనే లేదు. పది సంవత్సరాల ఉమ్మడి రాష్ట్రంలో 2004-2014 బూమ్ పీరియడ్‌లోనే ఒకటి రెండు సార్లు ఏదో మించింది. ప్రణాళిక 35-40శాతానికి అసలు చేరదు అంటే రాబడి రాదు అని అర్థం. రాబడి రాకుండానే ఈ శాతాలన్నీ లెక్క కట్టారా. ఇతర రాష్ట్రాల అనుభవంతో గాని, వాస్తవాలతో గాని, గత 5సంవత్సరాల అనుభవంతో గాని, లేదా గత 2 సంవత్సరాల అనుభవంతో గాని, ఈ లెక్కలకు బడ్జెట్‌కు అసలు సంబంధం లేదనే విషయాన్ని మీకు నేను గుర్తు చేస్తున్నాను. ఈ విషయం తొందర తొందరగా చెప్పే విషయం కాదు. చాలా ప్రధానమైన విషయం. ఇది ఒక భాగమైతే బడ్జెట్‌లో రాబడి లేని దానికి కేటాయింపులు ఉన్నాయి. కేటాయింపు చేసిన దానికి మంజూరులు ఉండవు. దానికి ఉదాహరణ మొత్తం 2014-15 సంవత్సరంలో . . .

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, జానా రెడ్డి గారికి ఒక విజ్ఞప్తి. ఏవియేషన్ షో సందర్భంగా ఈ రోజు భారత రాష్ట్రపతి గారు వస్తున్నారు. పెద్దలు జానా రెడ్డి గారు మాట్లాడుతుంటే విన్నాను. సబ్జెక్ట్ గురించి మాట్లాడడానికి చాలా సమయం కావాలని అన్నారు. జానా రెడ్డి గారు రేపు కంటిన్యూ చేయవచ్చు. గం.2.50నిలకు మనమందరం అక్కడికి వెళ్లాల్సి ఉంది. కాబట్టి, ఈరోజు మాత్రం గం.1.30నిలకు పూర్తి చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ కె. జానా రెడ్డి : ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు, చాలా సంతోషిస్తున్నాను. ఈ వాస్తవాలను స్వీకరించి మరల అధ్యయనం చేసి, మనం చేసి రాష్ట్రాన్ని పటిష్టం చేయడానికి ప్రయత్నం చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్టుగా ముఖ్యమంత్రి గారిని భావిస్తూ, అభినందిస్తున్నాను.

2014-15 సంవత్సరంలో కేటాయించిన దానికి, చెప్పిన దానికి ఒక్కొక్క సబ్జెక్ట్‌లోకి పోతే చాలా కష్టం గాని, ప్రస్తుతం ఒకటి రెండు సబ్జెక్టుల గురించి మాత్రమే నేను మాట్లాడతాను. మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించి 11వందల కోట్ల రూపాయల బడ్జెట్ ఎస్టిమేట్. కానీ, ఖర్చు పెట్టింది మాత్రం 300కోట్ల రూపాయలు. ఏది ఏమైనప్పటికీ మొత్తం బడ్జెట్‌లో 60శాతం మాత్రమే ఖర్చుపెట్టారు. మొత్తం లక్ష కోట్లలో 60శాతం ఖర్చులు మాత్రమే వివిధ సబ్జెక్టుల్లో ఉన్నాయి నేను ప్రత్యేకంగా వివరించలేను. ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో ఉన్నవి ఏ విధంగా చేయాలనే ప్రయత్నం ఉంటే లేనివి కొన్ని ఉన్నాయి తమరు కనిపెట్టారా లేదా, మీ దృష్టికి వచ్చాయా లేదా, ఒకవేళ వచ్చినప్పటికీ ఏమి ఆలోచిస్తున్నారు? మేము మీకు ఏ విధంగా సహకరించాలో మా అందరికీ, సభకు తెలియాలి. ఇది కాక, జిఎస్‌డిపి ఎంతెంత పెంచారు. 15శాతం పెంచి 6లక్షల 70వేలు వస్తుంది, 28 లేక 29 వేల రూపాయలు అప్పు పుడుతుందని అనుకున్నారు. మళ్లీ మళ్లీ చెబుతున్నాము 3½ శాతం అనే విషయానికి ఇప్పటి వరకు పర్మిషనే లేదు. ఉంటే మనకు వచ్చినప్పుడు తప్ప. ప్రధాన మంత్రి దగ్గరకు రమ్మంటే మేము కూడా వస్తాము. మీకు సహకరిస్తామని కూడా చెప్పాము. దీని కంటే చాలా సీరియస్ మేటర్ ఏమంటే ఈరోజు మీరు అంగీకరించిన ఫిట్‌మెంట్ అరియర్స్‌కి సంబంధించి 14 జూన్ నుండి 15 ఫిబ్రవరి వరకు సుమారు 6వేల కోట్ల రూపాయల బకాయి ఉంది. తరువాత మీరు పెంచిన డి.ఎ. ఇంచుమించు నెలకు 84వేల కోట్ల రూపాయల చొప్పున మొత్తం 700కోట్ల రూపాయలు ఉంది. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటుకు సంబంధించి పాత బాకీ 10-12వందకోట్లో ఎంతో అది మీకే తెలుసు. క్రిందిటి సంవత్సరం 3500కోట్లకు తక్కువ ఉండదు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంటుకు సంబంధించి 3500కోట్ల రూపాయలు ఈబడ్జెట్‌లో ఎక్కడా లేదు. ఒకవేళ ఉంటే నాన్‌ప్లాన్‌లోనే కలిసి ఉండాలి. 6వేల కోట్ల రూపాయల జీతభత్యాలు తప్పనిసరిగా ఇవ్వవలసిందే. ఇది ఒకవేళ దాటవేస్తే తడిసి మోపెడు అవుతుంది. లేదా ఉద్యోగస్తులు ఆందోళనకు దిగే అవకాశం ఉంది. మన రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోవాలని ఆశిస్తున్నాము కాబట్టి, అటువంటి అవకాశం ఇవ్వకుండా చూడాలి. వీటిని ఒకట్రెండేళ్లు దాటవేస్తే ఇంకా ఎక్కువ భారం అయ్యే ప్రమాదం ఉంది. 9గంటల విద్యుత్ సరఫరా చేసే హామీ ఇచ్చి వెంటనే మొదలు పెట్టమన్నారు. చాలా సంతోషం. కానీ, ఇస్తున్న సబ్సిడీ 4వేల రూపాయలు. విద్యుత్ సరఫరా గంటలు పెంచినప్పుడు విద్యుత్తు కొనుగోలుకు ఇంకా 3-4వేలు సరిపోతాయేమో, సర్దుకుంటామేమో అంటున్నారు. ఒకవేళ అవసరమైతే బడ్జెట్‌లో పెడతామని హామీ ఇవ్వాలి. కానీ, బడ్జెట్‌లో ఎక్కడా చూపించలేదు. అంటే ఇన్ని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం మీద భారం పడుతుంది. అధ్యక్షా, ఒంటిగంటన్నర అవుతుంది. రేపటికి నేను అవకాశం తీసుకుంటాను. రేపు కూడా ముఖ్యమంత్రి గారు ఉంటే ప్రభుత్వానికి మేము ఏ విధంగా సహకరించాలి, అందరం కలిసి ముందుకు ఏ విధంగా పోవాలి అనే విషయాల పట్ల ఆలోచించుకోడానికి బాగుంటుందని విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

The House is adjourned to meet tomorrow at 10.00 am

(The House then adjourned at 01.27 pm., to meet tomorrow again i.e., on Thursday, the 17th day of March, 2016 at 10.00 am)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**